




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 | సంచిక : 191 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | సోమవారం 17 మార్చి 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## ముఖ్యమంత్రి మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు
- రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని వెల్లడి
- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయకున్నా జగదీశ్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా మొత్తం సరిపోదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చావును కోరుకున్న రేవంత్, ఆ తర్వాత మాట మార్చి బీఆర్ఎస్ ను అన్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జానారెడ్డిని కేసీఆర్ ఎప్పుడూ గౌరవంగా సంబోధించేవారని గుర్తు చేశారు.రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు.

వివరాలు 2లో..

- స్టేషన్ ఘనపూర్ లో ప్రజాపాలన సభ
- హాజరైన రేవంత్ రెడ్డి
- తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని వెల్లడి



# ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని, రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి వీరనారీమణులు పాలించిన నేల ఇది అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని ఆయన అభివర్ణించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మామునూరు ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, ఇప్పుడుది నిలుపుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం

వివరాలు 2లో..



## రూ.లక్ష కోట్లు దోచుకున్నారు.. ఆ డబ్బుతో ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘన కేసీఆర్ దని అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రూ.లక్ష కోట్లకు పైగా కేసీఆర్ కుటుంబం ఖాతాల్లోకి పోయిందని అన్నారు. ఆ అక్రమ సంపాదనతో ప్రభుత్వాన్ని కూల్చేస్తామని అంటున్నారని విమర్శించారు. డబ్బుందనే అహంకారంతో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని అంటున్నారని మండిపడ్డారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కు కనీసం పర్మిషన్ తీసుకురాలేకపోయిన బీఆర్ఎస్ కు తమ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. గోదావరి ప్రాంతంలో

వివరాలు 2లో..

## పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో 2 లక్షల ఇళ్లు ఇవ్వలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో 2 లక్షల ఇళ్లు ఇవ్వలేదని, పేదలు 2 లక్షల ఇళ్లు కోల్పోయారని మంత్రి సీతక్క విమర్శించారు. స్టేషన్ ఘన్ పూర్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు సీతక్క. గత ఐదేండ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, పేపర్లు లీక్ చేసి నోటిఫికేషన్ రద్దు చేయడం బీఆర్ఎస్ పని అయ్యిందని విమర్శించారు.ం



వివరాలు 2లో..

## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

- ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ వ్యాఖ్యలు
- పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరానా జీర్ణించుకున్నట్టుందని విమర్శలు



**పెన్ పవర్ డెస్క్:**జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె స్పందించారు. పవన్ కల్యాణ్ ... చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్ళొదిలేశారని... ఇప్పుడు ఆయన మోదీ,

వివరాలు 2లో..

## కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి

- బీజేఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆరోపణ
- మేనిఫెస్టోలో లేని అంశాలను తెరపైకి తెస్తున్నారంటూ ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైట్ చేస్తున్నాయని, బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, మేనిఫెస్టోలో లేని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళన, హైడ్రా వంటి అంశాలను ఎందుకు తెరపైకి తెస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.

వివరాలు 2లో..

## మేం శాంతిని కోరుకుంటుంటే... పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

- శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసిందన్న మోదీ
- 2002 గుజరాత్ అల్లర్లపై వివరణ
- తాము ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోమని స్పష్టీకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పాకిస్తాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారత దేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని



వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది

- రాష్ట్రంలో తాగడానికి నీళ్లు లేవన్న కేఏ పాల్
- నువ్వు భారత్ సమ్మిట్ పెడితే ఎవరొస్తారంటూ వ్యాఖ్యలు
- ప్రజల మీద ధ్యాస ఉంచాలంటూ హితవు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి 15 నెలల వ్యవధిలోనే ఫెయిల్డ్ సీఎంగా ముద్ర వేయించుకోవడం ఓ అన్నగా తనను బాధించిందని అన్నారు. "తమ్ముడూ రేవంత్ రెడ్డీ... ఇప్పుడే న్యూస్ లో



వివరాలు 2లో..

## మల్లన్న స్వామికి 50 వేల బోనాలతో తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతర..



**హైదరాబాద్ పెన్ పవర్::**తెలంగాణలోనే రెండో అతిపెద్ద మల్లన్న బోనాల జాతర జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దపూర్ లో అంగరంగ వైభవంగా జరిగింది. కాముడి పౌర్ణమి మొదటి ఆదివారం నిర్వహించే బోనాల జాతరలో వేలాది మంది భక్తులు బోనాలతో పెద్దపూర్ వచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే మల్లికార్జున స్వామిని స్థానికులతో పాటు చుట్టూ పక్కల జిల్లాలు, పక్క రాష్ట్రాల భక్తులు ఆరాధ్య దైవంగా కొలుస్తారు. మల్లన్నకు ఇష్టమైన ఆదివారం రోజున గత 29 ఏండ్లుగా గ్రామస్థులు ప్రతి ఆదివారం మాంసాహారం, మద్యం ముట్టుకోకుండా నియమ

వివరాలు 2లో..

## హిందీని ఏ రాష్ట్రంపై బలవంతంగా అమలు చేయబోం

**హైదరాబాద్ పెన్ పవర్::**ఏ రాష్ట్రంపై కేంద్రం బలవంతంగా హిందీని రుద్దబోదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. త్రిభాషా విధానంపై డీఎంకే రాజకీయం చేస్తుందన్నారు. రూపీ సింబల్ ను మార్చడం డీఎంకే దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు కిషన్ రెడ్డి. ఎన్నికల్లో లబ్ధి కోసమే డీఎంకే, కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. డీఎంకే సర్కార్ పై తమిళనాడు ప్రజల్లో అసహనం పెరుగుతోందన్నారు.ఆల్ పార్టీ మీటింగ్ కూడా స్టాలిన్ ఎన్నికల ఎత్తుగడ అని విమర్శించారు కిషన్ రెడ్డి. ప్రాంతీయ భాషలు ప్రోత్సహించాలని మొదట నిర్ణయం తీసుకుంది మోదీ ప్రభుత్వమేనని చెప్పారు. రాజగోపాలచారి ఆలోచనతోనే త్రిభాషా సిద్ధాంతం అమల్లోకి వచ్చిందన్నారు. డీలిమిటేషన్ పై కాంగ్రెస్, డీఎంకే దివాళ కోరు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు కిషన్ రెడ్డి. వచ్చే ఎన్నికల కోసమే స్టాలిన్ ఆరాటపడుతున్నారు..అందుకే ప్రతీది రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు కిషన్ రెడ్డి.



## ఎడిటర్ వ్యూ

# మీరు వస్తానంటే.. నేను వద్దంటానా?

వైసీపీ అధినేత జగన్ పార్టీ కార్యాలయం గేట్లు ఓపెన్ చేస్తున్నారు. గతంలో పార్టీని వీడిన నేతలను ఒక్కొక్కరుగా చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీని వీడి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునేందుకు కూడా జగన్ సిద్ధమయినట్లు తెలిసింది. ఈ మేరకు సంకేతాలను పంపారు. గత ఎన్నికలకు ముందు, తర్వాత వివిధ కారణాలతో పార్టీని వీడి అనేక మంది సీనియర్ నేతలు పార్టీని వీడి వెళ్లారు. సామాజికవర్గంగానే మాత్రమే కాకుండా ఆర్థికంగా బలమైన నేతలు కూడా పార్టీని వీడివెళ్లారు. అయితే ఇతర పార్టీలకు వెళ్లిన నేతలు అక్కడ ఆనందంగా లేరు. అక్కడ వారికి ప్రాధాన్యత దక్కడం లేదు. మరొక వైపు వైసీపీకి అంతో ఇంతో మళ్లీ గ్రాఫ్ పెరుగుతుందని భావించి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరగుతుంది.

**గత ఎన్నికలకు ముందు.. తర్వాత...**

గత ఎన్నికల సందర్భంగా సీట్లు దక్కని వాళ్లు, జగన్ పోకడలను నచ్చని వాళ్లు పార్టీని వదిలి వెళ్లిపోయారు. కూటమి ఏర్పాటుతో తమ ఓటమి ఖాయమయిందని నమ్మిన నేతలు భవిష్యత్ లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావించి తమ దారి తాము వెతుక్కున్నారు. జగన్ కూడా వెళ్లిపోయిన నేతలను ఎవరినీ ఆపలేదు. అలాగని రమ్మని పిలవడం లేదు. వారంతట వారు వస్తే మాత్రం తిరిగి పార్టీలో చేర్చుకుంటామని మాత్రం జగన్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. నిన్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎవరైనా వస్తానంటే తాను కాదంటానా? అని నవ్వుతూ ఆయన అనడంతో పార్టీని వీడిన నేతలను తిరిగి చేర్చుకుంటారన్న నమ్మకం నేతల్లో పెరిగింది.

**ఆళ్లను చేర్చుకోవడంతోనే...**

ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీని వీడి వెళ్లి వచ్చినా ఆయనను కూడా తిరిగి పార్టీలో చేర్చుకోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తాజాగా ఇప్పటికే రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో కాపు రామచంద్రారెడ్డి వైసీపీని వీడి కాంగ్రెస్ లో చేరిపోయారు. తిరిగి ఆయన వస్తానని కబురు పంపడంతో జగన్ అందుకు అంగీకరించారంటున్నారు. ఒక ఫైన్ మార్నింగ్ కాపుకు వైసీపీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. కాపు రామచంద్రారెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది.

**తూ.గో నేత ఒకరిని...**

అంటే కూటమి పార్టీకి చెందిన నేతలు ఎవరూ రారు. ఒకవేళ వచ్చినా ఎన్నికలకు ముందు మాత్రమే వస్తారు. తూర్పుగోదావరి జిల్లాలో అసంతృప్తిగా ఉన్న ఒక నేతను పార్టీలో చేర్చుకోవడానికి కూడా జగన్ దూతలను పంపినట్లు తెలిసింది. గత ఎన్నికలలో ఆయనకు టిక్కెట్ రాకపోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారని గ్రహించి దూతలను పంపారని సమాచారం. దీంతో పాటు ఇతర పార్టీల నేతలను కూడా పార్టీలోకి తీసుకుంటారని చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి కూడా అనేక మంది నేతలు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఫ్యాన్ పార్టీకి త్వరలో చేరికలు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతుంది.ఖ

# ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు

- మొదటి పేజీ తరువాయి

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని ఆయన విమర్శించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారని మండిపడ్డారు. ఉచిత కరెంటు పేరుతో డిస్కంలకు భారీగా బకాయిలు పెట్టారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన కారణమైన ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని, ఒక్క సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం గత ప్రభుత్వం చేసిన అప్పులకు సరిపోవడం లేదని, అయినప్పటికీ సంక్షేమ పథకాలకు నిధులు ఆపడం లేదని ఆయన స్పష్టం చేశారు. కడియం శ్రీహరి నిజమైన నాయకుడని, ఆయన తన కోసం ఎలాంటి పైరవీలు చేయకుండా ప్రజల కోసమే పథకాలు అడుగుతారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కడియం కావ్యను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో కొట్లాడి వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, ఖాజీపేటకు రైల్వే డివిజన్‌ను తీసుకువచ్చిందని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్లు పెట్టి నిర్మించినా అది మూడేళ్లు కూడా నిలబడలేదని, అది కాళేశ్వరం కాదని కూలేశ్వరం అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎన్ని, బీఆర్ఎస్ నిర్మించినవి ఎన్నో చర్చకు సిద్ధమా? అని కేసీఆర్‌కు ఆయన సవాల్ విసిరారు.

# ముఖ్యమంత్రి మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర భవిష్యత్తు పట్ల కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీఎస్డీపీలో నంబర్ వన్ గా, తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు.రాష్ట్రం పట్ల ప్రస్తుత సర్కారుకు బాధ్యత లేని కారణంగానే ప్రాజెక్టులు అగ్గిపెట్టెల్లా కూలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్ నిర్లక్ష్యం వల్ల రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం కేటీఆర్ తో తాను పోటీ పడలేదని, తామిద్దరం ఉద్యమకారులమని, కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశామని హరీశ్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని లాంటి రేవంత్ రెడ్డి పీడను వదిలించడానికి తాము పోటీ పడతామని హరీశ్ రావు తేల్చి చెప్పారు.

రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడం కోసం, మేలు చేయడం కోసం, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ఆయన వెంటపడతామని అన్నారు. ముక్కు పిండి మరీ మహాలక్ష్మి కింద రూ.2500 ఇప్పించడం కోసం, రైతు రుణమాఫీ పూర్తయ్యే వరకు, రైతులకు రూ.15 వేల రైతు బంధు డబ్బులు పడే వరకు రేవంత్ రెడ్డిని వెంబడిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ఒక్కొక్కరినీ తొక్కుకుంటూ, సీనియర్లపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, రూ.50 కోట్లకు పీసీసీ పదవి కొనుక్కున్నారని కొందరు చెప్పారని హరీశ్ రావు ఆరోపించారు.

# పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో 2 లక్షల ఇళ్లు ఇవ్వలేదు

- మొదటి పేజీ తరువాయి

తాము ఉద్యోగాలు ఇస్తుంటే కడుపులో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే సామాజిక న్యాయమని, అందుకోసమే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేయడానికి పూనుకున్నట్లు తెలిపారు. సీఎం చెప్పేదే చేస్తారు.. చేసేదే చెప్తారని అన్నారు. కేవలం 15 నెలల్లో 57 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు ఈ సందర్భంగా మంత్రి సీతక్క అన్నారు. ఇక రాష్ట్రంలో బీజేపీ కులమతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని విమర్శించారు.

# రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది

- మొదటి పేజీ తరువాయి

చూశాను. నువ్వు మీడియా రిపోర్టర్స్ ని అటాక్ చేయడం, అంతేకాకుండా 10 సంవత్సరాల వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పడం చూశాను. ఇవాళ కనీసం తాగటానికి మంచి నీళ్లు లేవు. అమీర్ పేటలో నీళ్ల కోసం ట్యాంకర్ ని తెప్పించుకుంటున్నాం. హైదరాబాదులో కోటి 20 లక్షల మంది ఉన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మార్చి లోనే నీళ్లు లేవంటే మరి ఏప్రిల్, మే, జూన్ లో పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించు. ఇప్పుడు నువ్వు ఏదో భారత్ సమిట్ పెడితే ఎవరు వస్తారు? ఒక్కసారి అర్థం చేసుకో... దేవుడు మనల్ని ఎందుకు కలిపాడు? నేను పోటీ చేయకుండా వరంగల్లో నీకు ఎందుకు మద్దతు ఇచ్చాను...? రాష్ట్రాన్ని బాగు చేయడానికి, అప్పులు తీర్చడానికి, అభివృద్ధి చేయడానికి, మంచి చేయడానికి... మరి నువ్వేం చేస్తున్నావ్...? బీజేపీ వాళ్ళని గెలిపిస్తున్నావ్... అలాగే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ కి మూటలు మోస్తున్నావ్ అని అందరూ చెబుతున్నారు. ఇప్పుడు దోచుకోవడం, దాచుకోవడం, పంచిపెట్టడమేనా లేదా ప్రజల మీద ధ్యాస ఉందా? నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... మంచి నీళ్ల కొరత ఏర్పడుతోంది... విద్యా, వైద్యం అన్నది కనిపించట్లేదు ఈ కొద్ది కాలంలోనే నువ్వు ఇంత ఫెయిల్డ్ ముఖ్యమంత్రి అయితే ఒక అన్నగా, ఒక శాంతి దూతగా, నీ అడ్వైజర్ గా నాకు ఎంత బాధేస్తుంది?" అంటూ కేఏ పాల్ వ్యాఖ్యానించారు.

# రూ.లక్ష కోట్లు దోచుకున్నారు.. ఆ డబ్బుతో ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

పంటలు ఎండిపోవటానికి కారణం బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. స్టేషన్ ఘన్ పూర్ లో రూ.800 కోట్ల అభివృద్ధి కార్యమాల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. గోదావరి, కృష్ణా నది పరివాహక ప్రాంతంలో పంటలు ఎండి పోవడానికి కారణం బీఆర్ఎస్ పార్టీనేనని అన్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం తీవ్ర నష్టం కలిగిందని, దీంతో పంటలు ఎండిపోయాయని అన్నారు. అదే విధంగా కృష్ణా నీటిని ఆంధ్రకు వదిలేసి ఈ నాడు పంటలు ఎండటానికి కేసీఆర్ కారకులయ్యారని విమర్శించారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోకి రూ.8 వందల కోట్ల నిధులు తెచ్చిన ఘనత కడియం శ్రీహరిదని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఇప్పటి వరకు ఎవ్వరూ ఇన్ని నిధులు ఈ నియె

తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లక్షా 58 వేల కోట్ల అప్పు చేశామని అంటున్నారని, ప్రతి నెల రూ.6 వేల 500 అసలు వడ్డీ కడితేనే దేశంలో మన

రాష్ట్రానికి గౌరవం ఉంటుందని , కేసీఆర్ అలాంటి పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు మంత్రి పొంగులేటి. రూ.8 లక్షల 18 వేల కోట్ల అప్పు మా నెత్తిన పెట్టి.. సుమారు లక్ష కోట్లు మింగేశారని విమర్శించారు.నోరు విప్పితే ముత్యాలు రాలుతాయన్నట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారని.. మాట్లాడితే నిజాలు బయటపడతాయనే మాట్లాడటం లేదని.. అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు.

# మేం శాంతిని కోరుకుంటుంటే... పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. 2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని ఆశించానని మోదీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం కలిగి వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాకిస్తాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, వారు నిరంతర పోరాటాలు, అశాంతి, భయంకరమైన ఉగ్రవాదంతో విసిగిపోయారని మోదీ అన్నారు.

తన మొదటి పదవీకాలంలో పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు తాను చేసిన ప్రయత్నాలకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన చెప్పారు. దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ఇది ఒక దౌత్యపరమైన ప్రయత్నమని ఆయన అన్నారు. తన విదేశాంగ విధానాన్ని ప్రశ్నించిన వారే, తాను సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించానని తెలుసుకుని ఆశ్చర్యపోయారని, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన జ్ఞాపకాలలో ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని చక్కగా వివరించారని మోదీ తెలిపారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని, భారతదేశం శాంతికి, సామరస్యానికి కట్టుబడి ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపామని, అయితే ఆశించిన ఫలితం రాలేదని ఆయన అన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్‌పై గత సంవత్సరం జరిగిన హత్యాయత్నాల గురించి ప్రస్తావిస్తూ, అమెరికా అధ్యక్షుడి ధైర్యాన్ని, నిబద్ధతను మోదీ కొనియాడారు. డొనాల్డ్ ట్రంప్‌తో తనకు బలమైన అనుబంధం ఉందని ఆయన అన్నారు.

2002 గుజరాత్ అల్లర్ల గురించి మోదీ మాట్లాడుతూ... గోద్రా ఘటనపై తప్పుడు కథనాలు ప్రచారం చేశారని అన్నారు. 2002కు ముందు గుజరాత్‌లో 250కి పైగా అల్లర్లు జరిగాయని, మతపరమైన హింస తరచుగా జరిగేదని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రపంచం కూడా ఉగ్రవాద కార్యకలాపాలు, హింస పెరుగుదలను చూసిందని ఆయన అన్నారు.

2002 నుండి గుజరాత్ రాష్ట్రంలో ఒక్క అల్లరు కూడా జరగలేదని ప్రధాని నొక్కి చెప్పారు. తన ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని, "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అనే సూత్రాన్ని అనుసరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలు ప్రయత్నించారని, కానీ చివరికి న్యాయం గెలిచిందని, కోర్టులు తనకు క్లీన్ చిట్ ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

# మల్లన్న స్వామికి 50 వేల బోనాలతో తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతర..

- మొదటి పేజీ తరువాయి

నిష్టలతో ఉంటారు. ఆదివారం ( మార్చి 16 ) మల్లన్న ఆలయంలో ఉదయం నుండే భక్తులు పోటెత్తారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్ గడ్ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. పట్నాలు వేసి, మల్లికార్జునుడికి ఇష్టమైన బోనాలను భక్తులు నైవేద్యంగా సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉపవాస దీక్షలతో భక్తులు స్వామి వారిని దర్శించుకొని, పట్నాలు వేసి, నిలువెత్తు బంగారం (బెల్లం) తులాభారం, వందల సంఖ్యలో గొర్రె పిల్లలను మల్లన్నకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఇష్టమైన గూడాన్నం, పరమాన్నం బోనాలు తీసి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. శివసత్తుల ఆటలు, ఒగ్గు కళాకారుల డప్పు మోతలతో ఆలయ పరిసరాలు సందడిగా కనిపించాయి. నైవేద్యం వండి స్వామి వారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. సాయంత్రం ఒకేసారి సుమారు 50 వేలకు పైగా బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. స్వామి వారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల శోభాయాత్ర అనంతరం రథోత్సవం జరిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

- మొదటి పేజీ తరువాయి

అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని విమర్శించారు. పవన్ మాటలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన' పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు. "జనసేన... జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరం. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, మత పిచ్చి బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరం. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇప్పటికైనా మేల్కొని, బీజేపీ మైకం నుంచి బయట పడాలి" అని షర్మిల హితవు పలికారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి

- మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ దుబాయ్ లో ఏం చేశారో రికార్డులు ఉన్నాయని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ, వాటిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ వంటి అంశాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి హామీలను విస్మరించి, ప్రశ్నలకు దాటవేస్తూ ఏకపాత్రాభినయం చేస్తున్నారని అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇవాళ అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సమాధానాలు చెప్పకుండా ఎదురుదాడి చేస్తున్నారని, ఆయన ప్రసంగం నిస్సారంగా ఉందని తెలిపారు.

శాసనసభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అయితే వాటి ఊసే లేదని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని ఆయన విమర్శించారు. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని చెప్పడం సరికాదని, రుణామాఫీ పూర్తయిందని గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారని ఆయన ఆరోపించారు. నిర్మల్ జిల్లాలో రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే తాను ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

# బెట్టింగ్ యాప్స్ వ్యవహారం... యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు

బెట్టింగ్ యాప్స్ పైనా, బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం చేసే వారిపైనా తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పోరాటం ఓ రేంజిలో కొనసాగుతోంది. తాజాగా, ప్రముఖ యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదైంది.ఈ విషయాన్ని సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ మాట్లాడినందునే అతడిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు.ఇటీవల హర్షసాయి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్స్ ను తాను ప్రమోట్ చేయకపోతే ఇతరులు ప్రమోట్ చేస్తారని... ఆ డబ్బును ఎందుకు పోగొట్టుకోవడం... అందుకే బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం కల్పిస్తున్నానని చెప్పాడు. అంతేకాదు, ఆ విధంగా వచ్చిన డబ్బును పేదలకు పంచుతున్నానని వెల్లడించాడు. ఈ వీడియోను చూసిన సజ్జనార్... హర్షసాయిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పార్కులకు నోచుకోని పార్వతీపురం ప్రజలు...

- కాలనీల లే అవుట్ లలో కానరాని పార్కులకు కేటాయించిన స్థలాలు
- బీడుగా ఉన్న ఎస్.ఎన్.ఎం., కాంప్లెక్స్ సమీపంలోని పార్క్ స్థలాలు..
- వైసిపి, టిడిపి పాలనలో పార్కుల అభివృద్ధి శూన్యం
- తక్షణమే పార్కుల అభివృద్ధి చేపట్టాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి -16,** అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం వెరసి పార్వతీపురం ప్రజలు పార్కులకు నోచుకోవటం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహనరావు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మండల అధ్యక్షులు తెల్ల గౌరీ శంకర్రావు తదితరులు పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణం జిల్లా కేంద్రమైనప్పటికీ చర్చి వీధిలో ఉన్న ఒకే ఒక్క పార్కు తప్ప ప్రజలకు పార్కులు అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. పార్వతీపురం పట్టణం నాలుగు దిక్కుల కొత్త కాలనీలతో విస్తృతం అయిందన్నారు. ఆయా కాలనీలు ఏర్పాటుచేసిన సమయంలో ఆయా లే అవుట్ లలో పార్కుల కోసం కేటాయించిన స్థలాలు ప్రస్తుతం కానరావడం లేదన్నారు. ఆయా స్థలాలు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో దాదాపు కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. ఎస్. ఎన్.ఎం. నగర్ లో, ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుకన ఉన్న పార్కుల స్థలాలు అభివృద్ధి చేయకపోవడంతో బీడుగా ఉన్నాయన్నారు. ఒక పార్కు స్థలం పశువుల మేతకు ఉపయోగపడుతుండగా, మరో పార్కు స్థలం మున్సిపల్ వాహనాల పార్కింగ్ కు వినియోగిస్తున్నారు. పట్టణ ప్రజలు ఉదయం, సాయంత్రం సమయంలో కాసింత సేద తీరేందుకు పార్కుకు వెళదామన్నా ఆశపడుతున్నప్పటికీ ... పార్వతీపురంలో పార్కులు లేక వారికి నిరాశే ఎదురవుతుందన్నారు. పిల్లలు ఆటపాటల ఆశలకు పార్కులు అందనంత దూరంలో ఉన్నాయన్నారు. ఇదంతా టిడిపి, వైసిపి పాలకుల వైఫల్యమే అని ఆరోపించారు. బెలగాం చర్చి వీధిలో ఉన్న మున్సిపల్ పార్కు బెలగాంలోని కొంతమంది ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఇక కొత్తవలస, రాయగడ రోడ్డు, జగన్నాధపురం, వైకెయం కాలనీ, టౌన్ ప్రాంతాల ప్రజలతో పాటు కొత్తగా ఏర్పడిన కాలనీలకు చెందిన ప్రజలు పార్కులకు నోచుకోవటం లేదన్నారు. గ్రేడ్ వన్ మున్సిపాలిటీ, జిల్లా కేంద్రమైన పార్వతీపురంలో పార్కుల అభివృద్ధి చేయకపోవడం అధికారుల పాలకుల నిర్లక్ష్యానికి తార్కాణం అన్నారు. తక్షణమే సంబంధిత పాలకులు, అధికారులు స్పందించి అన్ని ప్రాంతాలలో ప్రజలకు అందమైన పార్కులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు నగర క్రీడాకారులు అభినందించిన రాష్ట్ర అధ్యక్షుడు డా . కేఎన్ఆర్



**గాజువాక :పెన్ పవర్ , మార్చి 16** పాతకర్నవానిపాలెం బిజేపి కన్వీనర్ , రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ మార్చి నెల 20 నుండి 25వ తేదీ వరకు ఉత్తర్ ప్రదేశ్ లో సువార్తి యూనివర్శిటీలో జరగనున్న జాతీయ స్థాయి యూనివర్సిటీల కిక్ బాక్సింగ్ పోటీలకు జిల్లాలో ఆంధ్ర యూనివర్సిటీ మరియు జేఎన్టీయూ యూనివర్సిటీ నుండి ఆరుగురు క్రీడాకారులు వెళ్లనున్నట్లు తెలిపారు. వారికి అబినందనలు తెలుపుతూ విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ మరియు రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నూకరాజు,కోచ్లు ఆనంద్, వెంకట్,టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ క్లబ్ నుండి జాతీయ పోటీలకు ఎంపికైన శ్రావణ్ కుమార్ ,సూరజ్ తరుణ్ ,గంట అజయ్ ,దినేష్ ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం

- అన్న సమారాధన లో పాల్గొన్న వెలగపూడి ప్రతాప రుద్ర



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 17:** విశాఖ తూర్పు 12,వ వార్డు, గనబాబు నగర్ లో గల సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొని స్వామివారి ఆశీస్సుల అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నసమారాధనకు స్థానికంగా ఉన్న ప్రజలే కాకుండా సమీప ప్రాంతాల భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలోవార్డు అధ్యక్షులు గాడి సత్యం,కాయత గోవిందరావు,కొయ్య పైదిరాజు,మక్కా దామోదర్ లోవరాజు,శ్రీను రమణ ఆలయ కమిటీ సభ్యులు, గనబాబు నగర్ గ్రామప్రజలు పాల్గొన్నారు

## పాడేరు ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 16:**-పాడేరు శాసన సభ్యులు మత్యరాస విశ్వేశ్వరరాజు పై చింతపల్లి పార్టీ మండల అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య,మండల కన్వీనర్ పాంగి గణబాబు అన్నారు.సమస్యలు ఉంటే కూర్చోని చర్యంచుకోవాలే తప్ప ఈవిధంగా ప్రతికల ద్వారా శాసనసభ్యులు ను పార్టీ నీ కించపరిచే విధంగా ప్రకటనలు చేయడం తగదన్నారు, ఎం ఎల్ ఎ గా జిల్లా అధ్యక్షులు గా నియోజకవర్గం బాధ్యులు గా నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ పటిష్టతకు ఎంతో పాటు పడుతున్నారని అలాంటిది ఆయన పై ఇలాంటి దిగజారుడు ప్రకటనలు చేయడం మంచిది కాదని అన్నారు.కార్యకర్తలకు గానీ నాయకులకు గానీ ఏ సమస్య వున్నా ఆప్యాయతగా పలకరించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న విశ్వేశ్వరాజు పై విమర్శలు చేయడం మంచిది కాదు అని అన్నారు.ఎంఎల్ఏ గారు బందువులు,మిత్రుల, కార్యకర్తల శుభకార్యాలకు ఆశుభకార్యాలకు వెళ్లినా దానిని కూడా వక్రీకరించి ప్రకటనలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనంఅనిఅన్నారు.

ఈమధ్య కాలంలో పార్టీ అధిష్టానం తీసుకొనే నిర్ణయాల ప్రకారం పార్టీ పదవులు అనుబంద విభాగాల పదవుల మార్పులు చేర్పులు జరుగుతున్నాయనీ దానితో తన పదవి ఎక్కడ ఊడుతుందోనీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈరోజు చింతపల్లి మండలం లో పార్టీ చాలా పటిష్టంగా ఉందనీ దీనికి కారణం కీ.శే.వైఎస్.రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గిరిజన ప్రాంతాలకు,గిరిజనులకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే అదే క్రమంలో కార్యకర్తలు, నాయకులు, సమన్వయం తో కలిసి కట్టుగా పనిచేయడం వలనేని అన్నారు.పార్టీ అధికారంలో లేక పోయినా నియోజకవర్గం బాధ్యులు గా జిల్లా అధ్యక్షులు గా పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేస్తున్న దమ్మున్న నాయకుడు విశ్వేశ్వర రాజు అనీ కొనియాడారు, శాసన సభ్యులు మత్యరాస విశ్వేశ్వరరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్టానాని కోరుతామన్నారు.

## అరిలోవ లో పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుక





స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 17: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని 1952 సంవత్సరంలోయాభై ఎనిమిది రోజులు నిరాహార దీక్ష చేస్తూ అమరుడైన పొట్టి శ్రీరాములు 191 మార్చి 16న జన్మించారు. గాంధీజీ కి ప్రియ శిష్యుడుగా ఉంటూ క్విట్ ఇండియా ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం మొదలగు స్వతంత్ర పోరాట ఉద్యమాల్లో పాల్గొన్నారు.ఆయనకు అమరజీవి ఆంధ్ర జాతిపితగా ఆయనకు ఉన్న బిరుదులు. 1901 మార్చి16 న జయంతిని రాష్ట్రం మొత్తం నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా తూర్పు నియోజకవర్గం ఆరిలోవ ప్రాంతంలో గల ఆయన విగ్రహానికి ఆరిలోవ ఆర్య వైశ్య సేవా సమైక్య ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సత్యవరపు రెడ్డియ్య గుప్త,బుడ్జెపు సన్యాసిరావు, రాంబాబు, సూరిబాబు,నాగేశ్వరరావు, వీరబాబు,సురేష్.మురళి తదితరులు పాల్గొన్నారు. టిడిపి 12 వార్డ్ అధ్యక్షుడు
గాడి సత్యం.11 వ వార్డ్ ముగడ రాజారావులు నివాళులు అర్పించారు.

## జీవీఎంసీలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 16. :**
ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహా రదీక్ష చేసి, ప్రాణాలర్పించి ,అమర జీవి యైన మహాపురుషుడు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ పొట్టి శ్రీరాములు అని జీవీఎంసీ వ్యయ పరిశీ లకులు సి. వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ఆదివా రం ఆయన జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎం సీ ప్రధాన కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని జీవీఎంసీ ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమం లో జీవీఎంసీ వ్యయ పరిశీలకలు వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జ యంతిని రాష్ట్ర వేడుకగా ఆంధ్ర రాష్ట్రం అంతా జరుపుకుంటున్నారని , 1901 మార్చి16న జ న్మించిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు ప్రాత:. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూ తుడై, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయులు, త్యాగ పురుషులని అన్నారు. ఆయన సామాజిక న్యా యం మరియు దళితుల అభ్యున్నతికి నిబద్ధ తతో , వారి హక్కుల కోసం మరియు మతప రమైన ప్రదేశాలకు ప్రాప్యత కోసం వారి త్యాగ నిరతిని గుర్తు చేశారు.మహాత్మా గాంధీ ప్రభావం తో ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండి యా ఉద్యమం వంటి ప్రధాన స్వాతంత్ర్య ఉద్య మాలలో పాల్గొని అనేకసార్లు జైలు శిక్ష అను భవించి సస్య శ్యామలమైన ఆంధ్ర రాష్ట్రాన్ని వారి త్యాగంతో మనకు అందించిన మహ నీయులు శ్రీ పొట్టి శ్రీరాములు ప్రజల హృదయా లలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వారి సేవలను , త్యాగాలను వ్యయ పరిశీలకులు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఆఫీస్ ఇంచార్జ్ ఆనంద్, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే



పాడేరు ప్రాజెక్టు అధికారి,
గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ పై క్రమశిక్షణ చర్య తీసుకోవాలి
జడ్పిటిసి పోతురాజు బాలయ్య డిమాండ్

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 16:**-హెూళో పండుగ రోజున చింతపల్లి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఆరోవ తరగతి విద్యార్థి నీటి కుంట లో పడి మరణించడం చాలా బాధాకరం అని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పాఠశాలలో పరిమితికి మించి విద్యార్థులను చేర్పించి కనీస సదుపాయాలు కల్పించకపోవడం వలన విద్యార్థులు స్నానాలకు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్ళవలసిన పరిస్థితి.దీనివలన విద్యార్థులు ప్రమాదవసాత్తు మరణించడం జరుగుతుంది. అన్ని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలలో పరిమితికి మించి విద్యార్థులు ఉన్నారు.వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు అదికారులు పూర్తిగావిఫలమైయ్యారు. అందువలనేఈఅనార్థాలు జరుగుతున్నాయి.గిరిజన ఆశ్రమాల్లో విద్యార్థుల రేస్యో ప్రకారం ఉపాధ్యాయులు లేరు.బోదనేతర సిబ్బంది లేరు.బాలికల పాఠశాలలలో కనీసం వాచ్ మెన్సు లేరు. విద్యార్థులకు ఏరోగాలు వచ్చినా సంబంధించిన ఉపాధ్యాయులే చూసుకోవాలి.గతంలో హెల్త్ వర్కు ఉండేవారు వారిని తొలగించారు.పాఠశాలలో విద్యార్థులు మరణిస్తే ఉపాధ్యాయులను బాధ్యులను చేసి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోని సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసం.పరిమితికి మించి విద్యార్థులను చేర్పించడం, ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం ప్రభుత్వం, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కాదా? క్రమశిక్షణ చర్యలు తీసుకొంటే సంబంధించిన డిడి ని ప్రాజెక్టు అధికారి పై క్రమశిక్షణ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను అంతేగానీ ఉపాధ్యాయులను బాధ్యులను చేసి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాడాన్ని వ్యతిరేకిస్తున్నాను.మీరు అదికారులు గా ఆయా పాఠశాలల్లో అన్నీ వసతులు కల్పించి ఉపాధ్యాయులు బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే అప్పుడు క్రమశిక్షణ చర్యలు తీసుకొంటే హర్షిస్తాం.అంతేగానీ ఏ పరిస్థితుల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయో కనీస విచారణ జరపకుండా ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం.పాఠశాలలో కనీస సదుపాయాలు లేవు.ఒకొక్క పాఠశాల లో వందలమంది విద్యార్థులను చేర్పించుకొంటున్నారు.డార్మెంటు సదుపాయాలు లేక ఒకొక్క గదిలో కిక్కిరిసి ఉండి చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో విద్యార్థులు ఉన్నారు.వీరు గిరిజనులే కాదా ఎలాగైనా ఉంటారనే బావన అధికారులలో ఉంది.దీనికి ఉదాహరణే విద్యార్థి మరణం.విధ్యార్థి మరణించి మూడు రోజులైనా ప్రభుత్వం నుండి గానీ అధికారుల నుండి గానీ ఎటువంటి స్పందన లేదు.తూతూమంత్రంగా సంబంధించిన డిడి గారు వచ్చి ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తున్నామనీ చెప్పి వెళ్ళారు తప్ప విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని గానీ,ఏకోశానా అనలేదు.అది ఈప్రభుత్వానికీ అధికారులకు గిరిజనుల పట్ల ఉన్న శ్రర్ధ.అదే గిరిజనేతరులైతే ఆగమేఘాల మీద స్పందించి ఎక్స్ గ్రేసియాలు, అన్ని సదుపాయాలు కల్పించి భాదిత కుటుంబాని ఆదుకొనేవారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఈవిషయం పై గిరిజన మేధావులు,పెద్దలతో చర్చించి జాతీయ ఎస్ టి కమీషన్ వారిని, జాతీయ మానవ హక్కుల కమిషన్వారినిఆశ్రయిస్తామనీహెచ్చరిస్తున్నారు

## గృహ నిర్మాణాలకు అదనపు సాయంపై హర్షం వ్యక్తం చేసిన గృహ లబ్ధిదారులు

- పీఎం జన్ మన్ గృహాలకు లక్ష రూపాయలు అదనపు సాయం అందించటం హర్షనీయం
- దామనాపల్లి ఉప సర్పంచ్ గెమ్మెలి చిలకమ్మా

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 16:** షెడ్యూల్ తెగల్లో అత్యంత వెనుకబడిన వర్గమైన ఆదిమ జాతి ఆదివాసీలు( పీవీటీజి ) లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. వారి సొంతింటి కల నెరవేర్చేందుకు చర్యలు చేపట్టింది. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా అర్హులైన పివిటిజి లకు భారీ సంఖ్యలో పక్కా గృహాలను చేసింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వీరికి అదనంగా లక్ష రూపాయలు అదనపు సాయం ప్రకటించింది. దీంతో గృహాలబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ పీఎం జాన్ మాన్ గృహ లబ్ధిదారులతో కలిసి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆదిమ జాతి గిరిజనులకు( పీవీటిజి) సొంతింటి కల నెరవేర్చటం కొరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించటం అభినందనీయమని, వారే ఆర్థిక స్థితిగతులను గమనించి గృహ నిర్మాణాలకు అదనంగా లక్ష రూపాయలు ప్రభుత్వం కేటాయించటం మా గృహ నిర్మాణాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీనివలన మా సొంతింటి కలలు సహకారం అవుతాయని ఆనందం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణానికి లక్ష రూపాయలు అదనపు సాయం ప్రకటించిన ప్రభుత్వానికి పివిటిజి ఆదిమ జాతి గిరిజనుల తరపున కూటమి ప్రభుత్వానికి



కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే గృహ లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహాలు నిర్మించుకోవాలని కోరారు. పలువురు పీఎం జాన్ మాన్ గృహాలబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బిల్లులు వేగంగా మంజూరు అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గెమ్మెలి సుబ్బారావు,అచ్చిబాబు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కి చంద్రబాబు కృషి

- జగన్ హయాంలో వ్యవస్థలన్నీ గొప్ప కూలిపో యాయి
- టి.డి.పి అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 16** :చంద్రబాబు నాయుడు సీ.ఎం.గా పగ్గాలు చేప ట్టే నాటికి సుమారు 11 లక్షలు కొట్లు అప్పులతో ఈ రాష్ట్రం ఉందని అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి కి చంద్రబాబు కృషి చేస్తున్నారు.జగన్ హయాంలో వ్యవస్థలన్నీ కుప్ప కూలిపోయాయి, హంద్రీ నీవా, తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులు ఆగిపోయాయి అని అన్నారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉమ్మడి విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాలో 2 లక్షలు కొట్లు అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు. పో లవరం కోసం 15 వేల కోట్లు అభివృద్ధి పను లు చేస్తున్నారు.15000 కోట్ల రూపాయిల విద్యుత్ ఉత్పత్తి చేసిన ఘనత చంద్రబాబుదే అని చెప్పారు సూర్య ఘార్ ద్వారా సోలార్ విద్యుత్ అం దిస్తున్నారు. గత ఐదేళ్లలో రహదారులు 3500 0 కిలోమీటర్లు రహదారుల పాడైపోయాయి. అమరావతి కి సంబంధించి రెండు వేల కోట్ల రింగ్ రోడ్డు నిర్మాణం,అమరావతి కి అటు అనం తపురం లింక్ చేస్తూ రహదారి నిర్మాణం గ్రీన్ సిగ్నల్ వచ్చింది.హైదరాబాద్ లో 35000 ఐటి ఉద్యోగాలు కల్పన చంద్రబాబు నేతృత్వంలో జరిగింది అని గుర్తు చేశారు. దావోస్ పర్యటన తో 10లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తెచ్చారు.విశాఖ లో ఐటి ఫార్మా ద్వారా ఉపాధి సృష్టిస్తున్నారు.సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నారు.మహిళలకు స్వయం ఉపాధి అందిస్తున్నారు.మహిళలకు ఈ వి వాహనాలు ఇస్తున్నారు.విజయ సాయి రెడ్డి లాంటి వ్యక్తులు జగన్ కోసం మాట్లాడుతున్నారు అని ఎద్దేవా చేశారు విజయ సాయిరెడ్డి నిజాలు మాట్లాడు తున్నారు.విజయసాయిరెడ్డి లో పరివర్తన వ చ్చింది అని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం నాయకులు భరత్ పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశాలను సందర్శించాలి








**శారీరక శ్రమతో ఆరోగ్యం**

**ప్రతిరోజు ఒక గంట సమయం వ్యాయామానికి కేటాయించాలి**

**జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, అనకాపల్లి మార్చి 16:** ఆరోగ్యానికి శారీరక శ్రమ ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఆదివారం యోగా లైఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీను పాడేరు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తో కలిసి ఆమె ప్రారంభించారు.

యోగా లైఫ్ వారి ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలపై ప్రచారం చేస్తూ తుంపాలలో గల యోగా లైఫ్ ఫౌండేషన్ భవనం నుండి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి మీదుగా బొజ్జన్న కొండ వరకు నిర్వహించిన ఆరోగ్యానికి, పర్యావరణానికి హితమైన సైక్లింగ్ ర్యాలీ లో పాల్గొన్నారు .

అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ విలేకరులతో మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండుటకు శారీరక శ్రమ చాలా అవసరమని తెలిపారు. ప్రతిరోజు కనీసం ఒక గంట వ్యాయామానికి సమయం కేటాయించాలన్నారు. రోజువారీ కార్యకలాపాలలో సైక్లింగ్ ఒక భాగం చేసుకోవాలన్నారు. వ్యాయామం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలకు వ్యాయామం తప్పనిసరి చేయాలని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి బాగుంటే కరోనా వంటి వ్యాధులు వచ్చినప్పుడు శరీరం ఎదుర్కొంటుందని తెలిపారు. వ్యాధులు వచ్చినప్పుడు ఆసుపత్రికి డబ్బులు ఖర్చు పెట్టే కంటే, సైకిల్ కొనుక్కుని తొక్కడం ద్వారా ఆరోగ్యం ఆనందం వస్తుందని తెలిపారు.

పాడేరు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మన వారసత్వ సంపద, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. బొజ్జన్న కొండను పర్యాటకంగా ప్రమోట్ చేయడంతో పాటు, ఆరోగ్యానికి వ్యాయామం ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ప్రచారం చేస్తూ యోగాలైఫ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ మరియు యోగ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యోగా లైఫ్ ఫౌండర్ కె. బాబురావు, యోగ మాస్టర్లు దీపిక, రమాదేవి, మణికంఠ, మహాలక్ష్మి , స్థానిక డాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.







# ఆంధ్రరాష్ట్రము పొట్టి శ్రీరాములు త్యాగఫలం







జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి, మార్చి, 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు, జార్జిటౌన్, అణ్ణాపిళ్ళే వీధిలోని 165వ నంబరు ఇంటిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. వారి పూర్వీకులది ప్రస్తుత ప్రకాశం జిల్లా లోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామమని, స్వర్గీయ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు గాందేయమార్గంలో నిరాహారదీక్ష చేసి ఆశయసాధన కోసం కర్తవ్య దీక్ష సాధనకు ప్రాణాలను తృణప్రాయంగా వదిలి అమరజీవిగా నిలిచారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టి ఎన్ టి యు సి లో చేరిన విశాఖ ఉక్కు కార్మికులు

**గాజువాక: పెన్ పవర్, మార్చి 16:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో స్టీల్ ప్లాంట్ టి ఎన్ టి యు సి లో వివిధ కార్మిక సంఘాల నుండి చేరారు .ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాంట్ ప్రగతి తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ అయిన టి ఎన్ టి యుసి పనిచేస్తుందని అన్నారు ఈ సందర్భంగా యూనియన్ లో చేరిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ యూనియన్ బలోపేతకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమానికి స్టీల్ ప్లాంట్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జి ఆంజనేయులు, పి యువతేజ ఈఏ నాయుడు గంప కుటుంబరావు ,బి ఏ నాయుడు ఎస్ రవి కె కిషోర్ ఈర్ల అప్పారావు ఎస్ ఆచారి ఎస్ అప్పారావు స్టీల్ టి యన్ టి యు సి ఉపాధ్యక్షుడు కోన సోమినాయుడు మండవ రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 16:** ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని రింతాడ పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ప్రతి దుకాణం దారుని వద్దకు వెళ్లి ప్లాస్టిక్ కవర్ల నిషేధం గురించి వివరించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధం గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటరావు, వార్డు సభ్యులు, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ.ఎస్.ఆర్టీ.సీ ఉచిత బస్సు ప్రయాణం

విద్యార్థుల హాల్ టికెట్ తో పల్లెవెలుగు, అల్ట్రా పల్లివెలుగు సిటీ ఆర్డినరీ బస్సు ప్రయాణం



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 16** :విశాఖపట్నం జిల్లాలో ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ బి. అప్పలనాయుడు పదో తరగతి ఎగ్జామినేషన్ కు తదుపరి ఏర్పాట్లు చేసి ఉన్నా రు.మార్చి 17వ తారీకు నుండి 31 మార్చి వ రకు జరిగే ఎస్ఎస్సి ఎగ్జామినేషన్ కు ఏ.పీ ఎస్.ఆర్టీ.సీ ఉచితంగా విద్యార్థుల హాల్ టికెట్ తో పల్లెవెలుగు, అల్ట్రా పల్లివెలుగు సిటీ ఆర్డినరీ బస్సు ప్రయాణం కల్పిస్తున్నది. విద్యార్థులకు ఎటువంటి బస్సు పాసు అవసరం లేదు. విద్యా ర్థుల హాల్ టికెట్స్ ప్రతిపాదికతే పల్లె వెలుగు సిటీ ఆర్డినరీ బస్సులలో ఫ్రీగా ఉచితంగా అను మతించ బడుచున్నది. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరడమైన ది. పదో తరగతి ఎగ్జామినేషన్స్ ఉదయం 9:30 నిమిషాల నుండి 12.45 నిమిషాల వరకు ఎగ్జా మ్ ఉండును. విశాఖ జిల్లాలో ఉదయం 7 గం టల నుండి డిపో మేనేజర్సు సూపర్వైజర్స్ కంట్రోలర్ వివిధ ముఖ్యమైన కూడలిలో ఉండి విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి బస్సులలో ఇబ్బంది లేకుండా ఈ పరీక్ష రోజులను చర్యలు తీసుకుని ఉన్నారు.

# ఘనంగా కిడ్స్ కాన్వకేషన్






**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 16 :**పారిశ్రామిక ప్రాంతం వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీలో కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్లో గ్యాలన్ట్రీ కిడ్స్ పారడైస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కిడ్స్ కాన్వకేషన్ ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం తో పాటు మెడల్స్ బహూకరించారు . విద్యార్థులను ప్రోత్సహిస్తూ చేస్తున్నటువంటి ఈ కార్యక్రమానికి అందరిని ఆకట్టుకుంది . చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్కూలు యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతి, అతిథి కృష్ణవేణి, స్కూలు యాజమాన్యం సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరా లకు ఆదర్శం

- ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు
- జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చ్ 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావిత రాలకు ఆదర్శమని జాయింట్ కలెక్టర్ కె మ యూర్ అశోక్ అన్నారు. పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు సందర్భంగా ఆదివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రాణాలను కూడా ఫణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి అని, ఆయన జీవితం ఎప్పటికీ అనుసరణీయమన్నారు. భా షా ప్రయుక్త రాష్ట్రా ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన అమరుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవాని శంకర్ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నేరాలతో ఆస్తులు సంపాదిస్తే అటాచ్ చేస్తాం

- గంజాయి విక్రయాలు, అక్రమ రవాణ చేపట్టినా, వినియోగించినా నేరమే
- 2025సం.లో జిల్లాలో 24కేసులు నమోదు చేసి, 265.626 కిలోల గంజాయి సీజ్
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విజయనగరం, మార్చి 16** :గంజాయి వ్యాపారాలు సాగిస్తున్న గ్రూపుల లింకులు చేధించి, కఠిన చర్యలు చేపడుతున్న పోలీసుశాఖగంజాయి విక్రయాలు చేపట్టినా, అక్రమ రవాణకు పాల్పడినా, వినియోగించినా తీవ్రమైన నేరంగా పరిగణించి,చట్ట పరిధిలో కఠి న చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్, ఐపిఎస్ మార్చి16 న తెలిపారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మాద క ద్రవ్యాల నియంత్రణలో భాగంగా జిల్లాపోలీసు శాఖ ఒకవైపు కఠినమైన చర్యలు చేపడుతూ, మరోవైపు విద్యార్థులు, యువత, ప్రజలను మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతలో మార్పు తీసుకొని వచ్చి, వారిని తిరిగి సన్మార్గంలో నడపాలనే ఉద్ధేశ్యంతో, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప ప్రభావాలను యువతకు వివరించి, అవగాహన కల్పించి, చైతన్యం తీసుకొని వచ్చి,వారిని మా దక ద్రవ్యాల అలవాటుకు దూరం చేసి, తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు "సంకల్పం" కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామన్నారు.మరోవైపు గంజాయి విక్రయాలు, అక్రమ రవాణ, వినియో గాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.2024సం.లో గంజాయి అక్ర మ రవాణకు పాల్పడుతున్న వారిపై 62 కేసులు నమోదు చేసి, 1656.990 కిలోల గంజాయి, 70 గ్రాముల నల్లమందు స్వాధీనం చేసుకొని, 218 మందిని అరెస్టు చేసామన్నారు. అదే విధంగా 2025సం.లో ఇప్పటి వరకు 24 కేసులు నమో దు చేసి, 265.626కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, 65 మందిని అరెస్టు చేసామన్నారు. గంజాయి అక్రమ రవాణకు గ్రూపులుగా ఏర్పడి, వ్యాపారాలు సాగిస్తున్న 54మందిని గుర్తించి, గంజాయి కేసుల్లో నిందితులుగా చేర్చామన్నా రు. వారిలో 43మంది ఇతర రాష్ట్రాలకు చెంది నవారు ఉన్నారన్నారు. గంజాయి కేసుల్లో లిం కులను చేధిస్తున్నామని, అక్రమ రవాణకు బా ధ్యులైన ప్రధాన నిందితులను అరెస్టు చేస్తున్నా మన్నారు.గంజాయి వ్యాపారాలతో ఆస్తులు కూడబెట్టే వారిని గుర్తించి, వారి ఆస్తులను అటా చ్ చేస్తున్నామన్నారు. ఈ తరహా నేరాలకు తరుచూ పాల్పడే వారిపై హిస్టరీ షీట్లు తెరిచి, వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసామన్నారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు జిల్లాలో ఐదు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టామన్నారు. అదే విధంగా ప్రతీ రోజూ పది ప్రాంతాల్లో డైనమిక్ వాహన తనిఖీ లు చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా, వారిపై పి.డి.యాక్టు ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని గంజాయి వ్యాపారాలకు పా ల్పడే వారిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చ రించారు.



# విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని

- తప్పుపడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామ్మోహన్




**గాజువాక: పెన్ పవర్, మార్చి 16:**ఎస్ బి టి హోటల్లో టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో విళ్ళా రామ్మోహన్ కుమార్ మాట్లాడుతూ వామపక్షాలవి ఉద్దేశపూర్వక ఉద్యమాలు చేస్తున్నారని పోరాటాల పేరుతో రాజకీయ లబ్ది పొందాలనుకోవడం విచారకరం అని,
రాజకీయాలు పక్కన పెట్టి సమిష్టిగా పోరాడాలని,
ఐక్య ఉద్యమ%శీ% ద్వారానే ఏదైనా పరిష్కారం అవుతుందని,
పనిచేసే కూటమి నాయకత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలి స్టీల్ ప్లాంటు ప్రైవేటుపరం దారి తీస్తున్న సమయంలో పల్లా శ్రీనివాసరావు అమరనిరాహార దీక్షకు పూనుకున్నారని, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడిగా నియమించినప్పుడు స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం కాకపోతే రాజీనామా చేస్తానని కూడా చెప్పడం జరిగినది. అంత నిస్వార్థంగా ఉక్కు కార్మికుల కొరకు ఉక్కు నిర్వాసితుల కొరకు అంకితభావంతో పనిచేస్తున్న పల్లా శ్రీనివాసరావుని ,సిఐటియు నాయకత్వం విమర్శించడం వారికి తగదు అన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ఉక్కు కోసం ఏం చేసిందో చెప్పగలదా అని ప్రశ్నించారు .విశాఖ ఉక్కును కాపాడుకోవడమే లక్ష్యంగా ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా పనిచేస్తున్నారు ఈ విధంగా వామపక్ష యూనియన్ లో ప్రవర్తిస్తే ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీలో కూటమి ప్రభుత్వ యూనియన్లు వైదొలుకుతామని హెచ్చరించారు.

స్టీల్ టిఎన్ టి యుసి నాయకులు నమ్మి సింహాద్రి మాట్లాడుతూ వెంటిలేటర్ పై ఉన్న విశాఖ ఉక్కుకు ప్రాణం పోసింది ఎన్డీయే కూటమి అని అన్నారు. సిఐటియు వారు వైసిపి ప్రభుత్వం ఉన్ననాడు గంగవరం పోర్టు ఆదానికి అమ్ముతున్నప్పుడు ఏమి లాలూచిపడ్డారని ఆనాడు సిఐటియు వారు నిద్రపోతున్నారా అని విమర్శించారు వామపక్ష యూనియనలు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించినట్లయితే ఉక్కు ఉద్యోగులు సరైన గుణపాఠం చెప్తారని ఉన్నారు. విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి సభ అధ్యక్షత వహించిన సమావేశంలో రాష్ట్ర జిల్లా స్టీల్ ప్లాంట్ టి ఎన్ టి యుసి నాయకులు పంచదార ఉగ్రం నంబరు దేవుడు పల్ల పెంటారావు నమ్మి సింహాద్రి ఉమ్మడి నరేంద్ర కుమార్ బొబ్బ రవీంద్రబాబు వెంకటేశ్వరరావు ఎం లక్ష్మణ్ రావు సిహెచ్ కన్నారావు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 16** : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి



**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 16 :** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ముఖ్య అతిథిగా హాజరై, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, భాషా ప్రాతిపదికపై ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని అన్నారు. తెలుగు భాషా వేదికగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం చేపట్టిన ఆయన ఆమరణ నిరాహార దీక్ష, భారత రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమని కొనియాడారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించి, సత్యం, అహింస, హరిజనోద్ధరణ లక్ష్యంగా జీవించిన పొట్టి శ్రీరాములు త్యాగం, భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన, చివరికి ప్రాణ త్యాగం చేసి భాషా సమగ్రతకు మార్గదర్శకుడయ్యారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టీ.వీ.విజయ్ కుమార్, ఎస్సై సురేంద్ర కుమార్ సహా పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలు సమర్పించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# పోక్సో చట్టంపై అవగాహన కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి








తల్లిదండ్రులు పిల్లలను మంచి విలువలతో పెంచాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ఆలపాటి గిరిధర్, సీనియర్ సివిల్ జడ్జ్,కార్యదర్శి వెంకట శేషమ్మ, చింతపల్లి కోర్టు మెజిస్ట్రేట్ ఎం రోహిత్, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ పర్యటించారు. సీలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు. దింసా నృత్యాలను, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు చేసిన దింసా నృత్యాలను జడ్జ్ అభినందించారు. సంస్కృతి సంప్రదాయాలు గొప్పవి అని అన్నారు. పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పిల్లలు అన్ని శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాలను గురించి తెలుసుకొని ఉండాలని, అలాగే పోక్సో చట్టం గురించి తెలిపారు. పిల్లలను తల్లిదండ్రులు మంచి విలువలతో పెంచాలని తెలిపారు. పోక్సో చట్టం వచ్చిన కేసులు చాలా కఠినంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ ప్రాంతాలలో పనిచేయుచున్న కమిటీలు గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు సమాచారం ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్, హ్యూమన్ ట్రాకింగ్ లపై ఎంతో కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ శాఖకు తెలియజేస్తున్నామన్నారు. గవర్నమెంట్ ఉద్యోగులు జీతం తీసుకుంటూ పని చేయకపోతే నేరుగా ఆధారాలతో జిల్లా న్యాయ సేవా సదన్ కార్యదర్శి విశాఖపట్నం దృష్టికి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అట్టి ప్రభుత్వ ఉద్యోగి నిజా నిర్ధారణ అయితే ఉద్యోగస్తులపై చర్యలు ఉంటాయన్నారు. పోక్సో చట్టం టోల్ ఫ్రీ నెంబర్ 1098కి ప్రతి ఒక్కరూ సమాచారం చేరవేయవచ్చును అన్నారు. జిల్లా న్యాయ సేవా సదన్ అధికార సంస్థ జడ్జి శేషమ్మ మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పానీయాలు అవకాశం లేకుండా అవగాహన కల్పించాలని యువతను అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి పథకాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వరప్రసాద్, ఏ టి డబ్ల్యూ ఓ విజయ నాగలక్ష్మి, తహసిల్దార్ టి.రామకృష్ణ, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి, న్యాయవాదులు,మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, పారా లీగల్ వాలంటరీలు పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, మార్చి 16 :** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలంలో ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

# ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 16** : ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ - 2025, మార్చి 17 నుండి ప్రారంభమయ్యే పరీక్షల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేశారు. ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ -2025, మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు వ్రాత పరీక్షలు నిర్వహించబడనున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 107 పరీక్షా కేంద్రాల్లో 22,042 మంది విద్యార్థులు (బాలురు %-% 10,435, బాలికలు %-% 10,339) పరీక్షలు రాయనున్నారు.

పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ముఖ్య సూచనలు

విద్యార్థులు ఉదయం 9:00 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం నుండి బయటికి వెళ్లడానికి అనుమతి లేదు. సున్నితమైన పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది. హాల్లోకి చీఫ్ సూపరింటెండెంట్ తప్ప ఎవరూ మొబైల్ ఫోన్ తీసుకురావద్దు.

అభ్యర్థులకు ముఖ్య సూచనలు:

హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలి. సెల్ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్ డివైజులు, స్మార్ట్ వాచ్లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసివేయాలని ఆదేశించాం. పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడడం నిషేధం %-% 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. మాల్ప్రాక్టీస్కి సంబంధించి ముఖ్య గమనిక:లి విద్యార్థులు ఎటువంటి మాల్ప్రాక్టీస్ లేదా అనైతిక చర్యలకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ఫైర్ మీన్స్) యాక్ట్, 1997 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి సదుపాయం పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేయబడింది. బ్యాగులు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల భద్రతకు పూర్తి బాధ్యత అభ్యర్థులదే.



## వైసీపీకి మరో షాక్.. 'గుంటూరు' మిస్






**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నేతల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అవుతోంది. స్థానిక సంస్థల్లో అధికారంలో కొనసాగుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పదువులు ఉన్నా వైసీపీ నేతలు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోతున్నారు. దీంతో పవర్ లేని పోస్టులు ఎందుకంటూ స్వయంగా తప్పుకుంటున్నారు. కూటమి పార్టీల పక్కా స్కెచ్ తో పొమ్మనలేక పొగబెడుతున్నాయని కూడా అంటున్నారు. దీంతో మున్సిపల్ కార్పొరేషన్లలో ఇంకో ఏడాది పదవీకాలం ఉన్నా, మేయర్లు తప్పుకోవాల్సివస్తోందని అంటున్నారు. దీనికి తాజా ఉదాహరణ గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు అని చెబుతున్నారు. నాలుగేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన కావటి మనోహర్ నాయుడు తాజాగా తన పదవికి రాజీనామా చేశారు. అంతేకాకుండా వైసీపీని త్వరలో వీడుతానని ప్రకటించారు. ప్రస్తుతానికి తన రాజీనామాను కలెక్టరుకు పంపినా, పార్టీకి మాత్రం ఇంకా రాజీనామా చేయలేదు. మేయర్ రాజీనామాను కలెక్టర్ ఆమోదించిన తర్వాత పార్టీకి రాజీనామా చేస్తారని ఆయన కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది కూటమి అధికారంలోకి వచ్చాక గుంటూరు రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. టెక్నికల్ గా వైసీపీకి బలం ఉన్నప్పటికీ ఎక్కువ మంది కార్పొరేటర్లు టీడీపీకి మద్దతు ప్రకటించారు. దీంతో ఇటీవల నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులే గెలిచారు. అదేవిధంగా మేయర్ మనోహర్ నాయుడి మాటకు ఏ మాత్రం విలువ లేకుండా చేస్తున్నారని అంటున్నారు. మేయర్ ఆదేశాలను కమిషనర్ ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు మేయర్ డ్రైవర్ ను తప్పించడంతోపాటు ఆయనకు తెలియకుండా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అవమానిస్తున్నారని ఆవేదనతో మనోహర్ నాయుడు రాజీనామా చేసేశారు. ఇంకోఏడాది పదవీకాలం ఉన్నా, మేయర్ పీఠంపై కూర్చొని అవమానాలు భరించేకన్నా తప్పుకుని హాయిగా ఉండటమే మేలన్న ఆలోచనతో కావటి తన పదవికి రాజీనామా చేశారంటున్నారు. వాస్తవానికి ప్రస్తుతం టీడీపీలోకి జంప్ చేసిన కార్పొరేటర్ల బలంతో మేయర్ పై అవిశ్వాసం పెట్టి ఆయనను పదవి నుంచి దించే అవకాశం టీడీపీకి ఉందని చెబుతున్నారు. కానీ, ఆ పార్టీ మేయర్ పై అవిశ్వాసం పెట్టకుండా, ఆయనే తప్పుకునేలా స్కెచ్ వేసిందని అంటున్నారు. పొమ్మనలేక పొగబెట్టే విధంగా మేయర్ మాటకు విలువ లేకుండా చేయడం, ఆయనకు సమాచారం ఇవ్వకుండా కార్పొరేషన్ వ్యవహారాలు సాగిపోవడంతో మేయర్ ను అవమానించినట్లైందని అంటున్నారు. దీంతో అవమానాలు భరించలేక మేయర్ స్వచ్ఛందంగా తప్పుకున్నారని ప్రచారం జరుగుతోంది.

కాగా, కమ్మ సామాజికవర్గానికి చెందిన మేయర్ కావటి మనోహర్ నాయుడు వైసీపీపైనా అసంతృప్తిగా ఉన్నారని చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను చిలకలూరిపేట నుంచి పోటీ చేయించారు. ఆ ఎన్నికల్లో సుమారు 77 వేల ఓట్లు తెచ్చుకున్న కావటి, ఎన్నికల అనంతరం ఇన్చార్జిగా కొనసాగాలని భావించారు. అయితే ఎన్నికల అనంతరం మాజీ మంత్రి విడదల రజినికి తిరిగి చిలకలూరిపేట సమన్వయకర్త బాధ్యతలు అప్పగించడం కూడా కావటి జీర్ణించుకోలేకపోతున్నారని అంటున్నారు. తనకు ఆశ పెట్టడమే కాకుండా, గత ఎన్నికల్లో పోటీకి దించి ఆర్థికంగా నష్టపోయేలా చేశారని పార్టీపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. దీంతోనే మేయర్ పదవికి రాజీనామా చేయడంతోపాటు పార్టీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారని మనోహర్ నాయుడు అనుచరులు చెబుతున్నారు. మేయర్ రాజీనామాతో గుంటూరు కార్పొరేషన్ కూటమి చేతికి చిక్కినట్లైనని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## వైసీపీ డోర్స్ ఓపెన్.....చేరేది ఎవరు ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో విపక్ష పాత్రలో వైసీపీ ఉంది. ఆ పార్టీ గత తొమ్మిది నెలలుగా పరిమితమైన ప్రతిపక్ష పాత్రనే పోషిస్తోంది. క్యాడర్ లో ఇంకా జోష్ రావడం లేదు. లీడర్లలో నిస్తేజం అయితే వీడడం లేదు. అయితే కూటమి ప్రభుత్వం పది నెలల పాలన మీద ఇపుడిపుడే జనాలకు ఒక స్పష్టత వస్తోంది. ప్రయారిటీలు కూడా తెలుస్తున్నాయి.కూటమి ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకున్న కొన్ని సెక్షన్లలో అయితే తమ హామీలు తీరడం లేదని వైరాగ్యం వస్తోంది. దాంతో ఏమైనా గ్రాఫ్ వైసీపీ వైపు మళ్ళుతుందా అన్న చర్చ ఉంది. ఇవన్నీ పక్కన పెడితే వైసీపీ మీద అలిగి ఆ పార్టీ టికెట్లు ఇవ్వలేదని కోపగించి పార్టీని ఎన్నికల ముందు వీడి వెళ్ళిన వారు కాస్తా ఇపుడు కొందరైనా వెనక్కి రావాలని అనుకుంటున్నారుట.నిజం చెప్పాలంటే వీరంగా వైసీపీకి చెందిన వారే. వారే అయిదేళ్ళ పాటు అధికారంలో ఉన్నారు. అయితే కూటమి పార్టీలలో చేరితే తమకు అధికారంలో వాటా దక్కుతుందని భావించారు. ఆ విధంగా వారు ఆ వైపునకు వెళ్ళారు. కానీ అధికారంలోకి కూటమి వచ్చింది కానీ అక్కడ పదవులకు బోలెడన్ని లెక్కలు ఉన్నాయి.ఏ పదవి వచ్చినా మూడు పార్టీలూ సర్దుకోవాలి. పైగా అనేక సమీకరణలు పనిచేస్తాయి. దాంతో బయట నుంచి వెళ్ళిన వారికీ మరీ ముఖ్యంగా వైసీపీలో అయిదేళ్ళ పాటు అధికారం అనుభవించిన వారికి పదవులు ఇవ్వడం అంటే అసలు కాని పనిగా ఉంది. దాంతో వారిలో కొందరికి తొందరగా జ్ఞానోదయం అయి ఘర్ వాపసీఎ అన్నట్లుగా వెనక్కి రావాలని చూస్తున్నారుట.అలా చూస్తే కనుక అనంతపురం జిల్లా రాయదుర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తిరిగి వైసీపీ వైపు చూస్తున్నారని అంటున్నారు. ఆయనకు ఎన్నికల ముందు టికెట్ ఇచ్చేందుకు జగన్ నిరాకరించారు. దాంతో ఆయన ఆవేశపడి బీజేపీలో చేరారు. ఇపుడు అక్కడ ఉండలేక ఆయా వైసీపీ నీడకు రావాలని చూస్తున్నారు. ఆయన తాను వైసీపీలో చేరుతాను అని కబురు పంపారని తెలుస్తోంది. ఆయనను చేర్చుకోవడానికి జగన్ ఓకే చెప్పారని అంటున్నారు.ఒక మంచి ముహూర్తం చూసి ఆయన మెడలో కండువా కప్పి తిరిగి పాత సభ్యుడిగా చేర్చుకోవడానికి చూస్తున్నారుట. ఆయన ఒక్కరే కాదు చాలా మంది రాయలసీమలో వైసీపీ నుంచి ఇతర పార్టీలలో చేరారు. వారిని కూడా చేర్చుకోవడానికి వైసీపీ చూస్తోంది అని అంటున్నారు.ఈ విధంగా వైసీపీ ద్విముఖ వ్యూహంతో ఉంది అని అంటున్నారు. ఒక వైపు వైసీపీ పాత కాపులను తీసుకుంటూ మరో వైపు కాంగ్రెస్ లోని నేతలను రప్పించుకుంటూ వైసీపీ బలంగా ఉందని చాటి చెప్పాలని చూస్తోంది అని అంటున్నారు. ఇక కూటమిలోని పార్టీల నేతలు అయితే ఇప్పట్లో రారు అని వైసీపీ డిసైడ్ అయింది అని అంటున్నారు.కానీ నాలుగేళ్ళకు పైగా కూటమిని అధికారం ఉంది. దాంతో వారు వచ్చేది ఉండదని అంటున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ డోర్స్ అన్నీ ఓపెన్ చేసి మరీ వచ్చే వారిని వచ్చినట్లుగా చేర్చుకోవాలని చూస్తోందిట. ఒక విధంగా వైసీపీలో వచ్చిన మార్పుగానే దీనిని చూస్తున్నారు. పార్టీని ఒకసారి వీడితే వారిని చేర్చుకోవడానికి వైసీపీ అధినాయకత్వం సుముఖంగా ఉండేది కాదు. కానీ ఇపుడు మాత్రం పార్టీ కోసం ఈ రకంగా చేస్తున్నారు అని అంటున్నారు. సో వైసీపీ డోర్స్ తెరిస్తే చేరేవారు ఎవరు అన్నదే పెద్ద చర్చగా ఉంది మరి.

# ఒక్క మీటింగ్... పవన్ ఇమేజ్ డౌన్




**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి అయ్యాక చాలా అట్టహాసంగా నిర్వహించిన ఆ పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిజంగా పార్టీకి దిశా నిర్దేశం చేసాయా. పార్టీలో కొత్త జోష్ ని తెచ్చాయా. లేక వివాదాల మయం చేశాయా. లేక పవన్ ఇమేజ్ పెరిగిందా తగ్గిందా అంటే దీని మీద అనేక చర్చలు అనేక విశ్లేషణలు వస్తున్నాయి. ఈ మీటింగ్ పవన్ ఇమేజ్ ని డౌన్ చేసింది అన్నదే మెజారిటీ విశ్లేషణలు చెబుతున్న మాట. పవన్ స్పీచ్ లో ఆవేశం ఉంది కానీ ఎన్నో అనవసర విషయాల కలగాపులగం ప్రస్తావనలు కూడా ఉనాయని అంటున్నారు. ఇక ఆయన ఈ సమావేశం నుంచి తాను బీజేపీకి గట్టి మద్దతుదారుడిని అని చెప్పదలచుకున్నారా లేక జాతీయ రాజకీయాలలో తన ప్రవేశం ఉంటుందని చాటాలని అనుకున్నారా అంటే ఏమో ఏమైనా అన్న మాటా వినవస్తోంది.

ఇక జనసేన ఆవిర్భావ సభ మీద సోషల్ మీడియా వేదికగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ చేసిన ఒక వీడియో అయితే ఇపుడు తెగ వైరల్ అవుతోంది. ఆయన పవన్ 12 ఏళ్ళ రాజకీయ ప్రస్థానాన్ని ఒక్క మాటలో ఎలా చెప్పారూ అంటే అంతా పొంతన లేని తనం, నిలకడ నిబద్ధత లేని తనం అని ఘాటుగా విమర్శించారు. ఒక నాయకుడు నిజాయతీగా తన గురించి తాను చెప్పే విషయాలలో సైతం పవన్ పొంతన లేకుండా మాట్లాడారు అని ఆయన ఆక్షేపించారు. తాను ఎక్కడ పుట్టాను అన్న దాని మీద కూడా ఆయన అనేక ఊళ్ళు చెప్పారని తాను ఎక్కడ చదువుకున్నాను అన్న దాని మీద కూడా అనేక విషయాలు చెప్పారని పవన్ గతంలో మాట్లాడిన వీడియో సాక్షిగా గుర్తు చేశారు.

ఇక పవన్ తనకు కులం లేదని మతం లేదని చెబుతూనే కాపులు తనకు ఓటేయాలని కోరడాన్ని కూడా తప్పుపట్టారు. తాను బాప్టిజం తీసుకున్నాను అని చెప్పిన ఆయన మైనారిటీలు క్రిస్టియన్ల ఓట్లు వేయించుకుని ఎన్నికల్లో గెలిచాక సనాతనీగా మారడాన్ని అయితే ఆయన ఘాటుగా విమర్శించారు. అదృష్టవశాత్తు ఏపీలో ప్రజలకు మతోన్మాదం లేదని వారు శాంతి కాముకులు కాబట్టే పవన్ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నా ఏపీ బాగానే ఉంది అని అన్నారు. పవన్ గతంలో చెప్పిన సెక్యూలరిజం, సోషలిజం అన్నవి ఏమయ్యాయని ఆయన నిలదీస్తున్నారు.

అసలు జనసేన పార్టీకి అంటూ ఒక సిద్ధాంతం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఒక వైపు కమ్యూనిస్టులమని, లెఫ్టిస్టులమని చెబుతూ చేగువేరా అని చెప్పుకుని తిరుగుతూ ఇపుడు చూస్తే ఈ రోజు హిందూత్వాన్ని ఒక రైటిస్టు పార్టీగా అనుసరిస్తున్నారని తప్పుపట్టారు. యువత ప్రజలు జనసేన వెంటపడి తన కాలాన్ని విలువైన జీవితాన్ని వృథా చేసుకోవద్దని ఆయన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున విన్నపం కూడా చేశారు. ఈ రోజున దేశంలో మైనారిటీలు క్రిస్టియన్లు భయపడే వాతావరణం ఉందని అన్నారు. పవన్ లాంటి వారే ఈ రకంగా ఎన్నో యూటర్నులు తీసుకోవడం పట్ల అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎక్కడైనా మెజారిటీల వైపు కాదు, మైనారిటీలకే అండగా ఉంటామని చెబుతారని అన్నారు.

ఇక ముప్పై వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారని పవన్ చెప్పి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతి కేసు ఏమి చేశారని నిలదీశారు. ఆ శాఖలన్నీ మీ దగ్గరే ఉన్నాయి, వారిని ఎందుకు వెనక్కి తీసుకుని రాలేకపోతున్నారని ప్రశ్నించారు. వాలంటీర్ల పొట్ట కొట్టమని పది వేల జీతం ఇస్తామని చెప్పి ఇపుడు నయవంచనకు గురి చేశారని నిందించారు. నా పార్టీని నా వారితో నింపను అని చెప్పిన పవన్ నాగబాబుని ఎలా తీసుకుని వస్తున్నారని ప్రశ్నించారు. కులం లేదని చెప్పి రెండు మంత్రి పదవులు కాపులకు ఇచ్చారని పవన్ మీద విరుచుకునిపడ్డారు. రాజ్యాంగం ప్రకారం రాగద్వేషాలు లేకుండా పాలిస్తామని చెప్పి కుటుంబానికి కాపుల కోసమే జనసేన పనిచేస్తోందని ఆయన తప్పుపట్టారు. సూపర్ సిక్స్ హామీలు నేరవేర్చి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. మీరు ఏ హామీలు ఇచ్చారో వాటి నుంచి తప్పించుకోలేరని ఆయన మండించారు. డీలిమిటేషన్ తెస్తున్నా పవన్ నోరు విప్పలేదని అన్నారు. పవన్ బీజేపీ ఉత్తరాది ఆధిపత్యాన్ని నిలదీయడం లేదని ఆయన ప్రశ్నించారు. మొత్తానికి చూస్తే ఒక్క మీటింగ్ తో పవన్ ఇమేజ్ డ్యామేజ్ అయిందా అన్న చర్చ అయితే సాగుతోంది.

సోషల్ మీడియా వేదికగా చాలా మంది పవన్ ప్రసంగాన్ని తప్పుపడుతున్నారు. చేగువేరా గురించి మాట్లాడే హక్కు పవన్ కి లేదని సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ అయిన బీవీ రాఘవులు ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పవన్ పార్టీ దశ దిశా లేకుండా సాగుతోందని కూడా ఈ మీటింగ్ మీద అనేక మంది విమర్శలు చేస్తున్న నేపథ్యంలో నిజంగా ఈ సభ వల్ల పొలిటికల్ మైలేజ్ ఏమైనా వచ్చిందా అన్నదే ఇపుడు హాట్ టాపిక్ గా ఉంది.

# మహారాణా ప్రతాప్ వారసుడు ఇక లేరు.. వీరి చరిత్ర చూస్తే..



**హైదరాబాద్ పెన్ పవర్:** మేవార్ రాజకుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రాజ్పుత్ రాజు మహారాణా ప్రతాప్ సింగ్ వారసుడు, హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్ అరవింద్ సింగ్ మేవార్ (81) ఆదివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఉదయపూర్లోని సిటీ ప్యాలెస్లో తన నివాసంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో మేవార్ ప్రాంతంలో శోకసంద్రం అలుముకుంది. అరవింద్ సింగ్ మేవార్ చాలా కాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తను మేవార్ రాజకుటుంబం అధికారికంగా ధృవీకరించింది. సోమవారం ఉదయపూర్లో అరవింద్ సింగ్ మేవార్ అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ అంత్యక్రియలకు రాజకుటుంబ సభ్యులు, ప్రముఖులు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది.

**హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్ గా..**

అరవింద్ సింగ్ మేవార్ హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్ గా ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. ఆయన నాయకత్వంలో ఈ హోటల్స్ గ్రూప్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందింది. రాజస్థాన్ యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఆయన హోటళ్లను అభివృద్ధి చేశారు. పర్యాటక రంగంలో ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయం. అరవింద్ సింగ్ మేవార్ మరణం మేవార్ ప్రాంతానికి తీరని లోటు. ఆయన కేవలం ఒక రాజు వారసుడు మాత్రమే కాదు, ఆయన ప్రజలందరికీ ఆత్మీయుడు. ఆయన మరణ వార్తతో ఉదయపూర్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా తమ దుఃఖాన్ని వ్యక్తం చేస్తున్నారు. అరవింద్ సింగ్ మేవార్ జీవితం ఎందరికో ఆదర్శప్రాయమైనది. ఆయన తన వారసత్వాన్ని గౌరవిస్తూనే ఆధునిక ప్రపంచంలో తనదైన ముద్ర వేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుందాం. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

**మహారాణా ప్రతాప్ వారసత్వం:**

మహారాణా ప్రతాప్ సింగ్ (మే 9, 1540 – జనవరి 19, 1597) మేవార్ రాజ్యాన్ని పాలించిన గొప్ప రాజపుత్ర రాజు. ఆయన తన ధైర్యసాహసాలు, మొఘల్ చక్రవర్తి అక్బర్ యొక్క విస్తరణవాదానికి వ్యతిరేకంగా చేసిన పోరాటం కారణంగా భారతీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన హిందూ ధర్మం మరియు తన స్వతంత్ర రాజ్యాన్ని కాపాడుకోవడానికి చేసిన అలుపెరగని ప్రయత్నాలు ఆయనను ఒక స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలిపాయి. మహారాణా ప్రతాప్ 1540 మే 9న రాజస్థాన్లోని కుంభల్గఢ్లో జన్మించారు. ఆయన తండ్రి మహారాణా ఉదయ్ సింగ్ %××%, మేవార్ రాజ్యాన్ని పాలించిన సిసోడియా రాజవంశానికి చెందినవారు. ఆయన తల్లి రాణి జీవత్ కన్వర్. ప్రతాప్ చిన్నప్పటి నుండి ధైర్యవంతుడుగా, బలవంతుడుగా పేరుగాంచాడు. ఆయన యుద్ధ విద్యలు, ఆయుధాల వినియోగంలో మంచి నైపుణ్యం సంపాదించాడు. 1572లో మహారాణా ఉదయ్ సింగ్ మరణించిన తరువాత ప్రతాప్ మేవార్ సింహాసనాన్ని అధిష్టించారు. ఆ సమయంలో మొఘల్ చక్రవర్తి అక్బర్ భారతదేశంలోని అనేక రాజ్యాలను తన ఆధీనంలోకి తెచ్చుకుంటున్నాడు. అనేక రాజపుత్ర రాజులు అక్బర్ ఆధిపత్యాన్ని అంగీకరించారు. కానీ ప్రతాప్ మాత్రం తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచాలని నిశ్చయించుకున్నారు. మహారాణా ప్రతాప్ మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరించలేదు. అక్బర్ అనేకసార్లు రాయబారులను పంపి ప్రతాప్ ను ఒప్పించడానికి ప్రయత్నించాడు, కానీ ప్రతాప్ తన నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు. ఇది చివరికి మొఘలులకు , మేవార్కు మధ్య తీవ్రమైన సంఘర్షణకు దారితీసింది. మహారాణా ప్రతాప్ , మొఘల్ సైన్యానికి మధ్య జరిగిన అత్యంత ముఖ్యమైన యుద్ధం హల్దీఘాటి యుద్ధం. ఇది 1576 జూన్ 18న రాజస్థాన్లోని హల్దీఘాటి వద్ద జరిగింది. ఈ యుద్ధంలో మహారాణా ప్రతాప్ స్వయంగా తన సైన్యానికి నాయకత్వం వహించారు. ఆయన యొక్క నమ్మకమైన గుర్రం చేతక్ ఈ యుద్ధంలో కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో మొఘల్ సైన్యం చాలా పెద్దదిగా ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ , ఆయన సైనికులు అద్భుతమైన ధైర్యంతో పోరాడారు. అయితే, మొఘలుల సంఖ్యాబలం ఎక్కువగా ఉండటంతో ఈ యుద్ధంలో మేవార్ ఓడిపోయింది. అయినప్పటికీ మహారాణా ప్రతాప్ మొఘలులకు లొంగిపోకుండా అక్కడి నుండి సురక్షితంగా తప్పించుకున్నారు. హల్దీఘాటి యుద్ధం తరువాత కూడా మహారాణా ప్రతాప్ మొఘలులతో తన పోరాటాన్ని కొనసాగించారు. ఆయన అడవులు , కొండ ప్రాంతాలలో తలదాచుకుంటూ మొఘల్ సైన్యంపై మెరుపు దాడులు చేస్తూ వారిని ఇబ్బంది పెట్టారు. ఈ కష్ట సమయంలో ఆయనకు భిల్లులు , ఇతర గిరిజన తెగల ప్రజలు అండగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ తన సైన్యాన్ని తిరిగి నిర్మించుకున్నారు. ఆయన చిత్తూరు , ఇతర కోల్పోయిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. తన జీవిత చరమాంకంలో ఆయన కొంతవరకు విజయం సాధించారు. తన రాజ్యంలో కొంత భాగాన్ని తిరిగి పొందగలిగారు. మహారాణా ప్రతాప్ 1597 జనవరి 19న 56 సంవత్సరాల వయస్సులో మరణించారు. వేటాడుతున్న సమయంలో జరిగిన ఒక ప్రమాదంలో ఆయన గాయపడ్డారు, దాని కారణంగా ఆయన మరణించారు. మహారాణా ప్రతాప్ తన ధైర్యం, పట్టుదల , దేశభక్తికి ప్రసిద్ధి చెందారు. ఆయన మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరించకుండా తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచడానికి చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. ఆయన భారతీయ చరిత్రలో ఒక గొప్ప వీరుడిగా స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా నిలిచిపోయారు. రాజస్థాన్లో ఆయనను ఒక దేవుడిగా భావిస్తారు. ఆయన గౌరవార్థం అనేక స్మారక చిహ్నాలు.. విగ్రహాలు నిర్మించబడ్డాయి. ఆయన కథ నేటికీ ప్రజల హృదయాలలో నిలిచి ఉంది. ఆయన వారసుడు మరణంతో వీరి చరిత్ర ను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

# ఫీల్డ్ వదిలేస్తున్న దువ్వాడ ?



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఫైర్ బ్రాండ్ పొలిటీషియన్ అన్నది తెలిసిందే. ఆయన దూకుడుగా రాజకీయం చేస్తారని పేరు. ప్రత్యేకించి శ్రీకాకుళం జిల్లాలో ఆయన కింజరాపు కుటుంబం మీద డైరెక్ట్ ఫైట్ అన్నట్లుగానే దశాబ్దాల నుంచి చేస్తూ వస్తున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రజారాజ్యం నుంచి వైసీపీలో చేరారు. ఆయన ఎంపీగా ఎమ్మెల్యేగా పోటీ చేసినా విజయం అయితే దక్కలేదు. ఆయనను ఎమ్మెల్సీగా జగన్ అవకాశం ఇచ్చి పెద్దల సభకు పంపించారు. అయితే అధికారంలో వైసీపీ ఉన్నపుడు ఆయన రాజకీయంగా ప్రత్యర్థుల మీద ఘాటు విమర్శలు చేశారు. దాని మీద కేసులు అయితే ఇపుడు వచ్చి పడుతున్నాయి. లేటెస్ట్ గా చూస్తే పవన్ మీద ఆయన హాట్ కామెంట్స్ చేశారు.దాంతో ఆయన మీద మళ్ళీ కేసులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన అరెస్టుని జనసేన నేతలు కోరుకుంటున్నారు. మరో వైపు చూస్తే దువ్వాడ ఈ కేసులు పడిన తరువాత కొంత తగ్గినట్లుగా కనిపించారు. ఆయన ఎక్కడా మీడియా ముందుకు వచ్చి వైసీపీ తరఫున తన వాయిస్ అయితే వినిపించడం లేదు. మరో వైపు చూస్తే ఆయన తన భాగస్వామి మాధురితో కలసి వాకులా సిల్క్స్ అనే షోరూం ని హైదరాబాద్ లో ప్రారంభించారు.

పది కోట్ల రూపాయలతో ఈ షో రూం ప్రారంభం అయింది. ఈ షోరూం ని హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రారంభించారు. దీని మీద పవన్ ఫ్యాన్స్ అయితే గుర్రుగా ఉన్నారు. తమ నాయకుడి మీద విమర్శలు చేసిన వారి షో రూం ప్రారంభానికి ఎలా వెళ్తారు అని వారు గరం గరం అవుతున్నారు. ఈ నేపథ్యం ఇలా ఉంటే దువ్వాడ మాధురి కలసి మరిన్ని షో రూములను తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించాలని చూస్తున్నారని అంటున్నారు. ఆ విధంగా వస్త్ర వ్యాపర రంగంలోకి దువ్వాడ సీరియస్ గానే అడుగుపెడుతున్నారని అంటున్నారు. ఆయన అంతకు ముందు కాంట్రాక్టులు చేసేవారు అని చెబుతారు. ఇక ఆయనకు వేరే ఏ బిజినెస్ లు ఉన్నాయో ఏమో తెలియదు కానీ ఇపుడు మాత్రం ఆయన వస్త్ర వ్యాపార రంగంలోకి పెద్ద ఎత్తున దిగబోతున్నారు.

రానున్న రోజులలో ఈ రంగంలోనే తన జీవితాన్ని కొనసాగించాలని చూస్తున్నారని అంటున్నారు. రాజకీయాలకు ఆయన పూర్తిగా విరామం ఇస్తారని అంటున్నారు. మరో రెండేళ్లలో ఆయన ఎమ్మెల్సీ పదవీకాలం ముగుస్తుంది అని అంటున్నారు. దాంతో పొలిటికల్ ఫీల్డ్ కి ఆ ఫీల్డింగ్ కి ఆ ఫీలింగ్స్ కి కూడా గుడ్ బై చెప్పేసి ఇక బిజినెస్ ఫీల్డ్ నే ఎంచుకోవాలని కొత్త జీవితాన్ని ఆ విధంగా మొదలెట్టాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఇది ఎంతవరకూ నిజమో తెలియదు కానీ ఆయన అయితే ఎక్కువ సమయం బిజినెస్ వ్యవహారాల్లోనే గడుపుతున్నారని అంటున్నారు. ఆయన కనుక తప్పుకుంటే వైసీపీకి ఈ జిల్లాలో మరో కీలక నేత దూరం అయినట్లే అని అంటున్నారు.

# ఈ పదీ అలవాటు చేసుకుంటే.. మీ బ్రెయిన్ పవర్ ఫుల్?!

**చిన్నపాటి వ్యాయామాల నుంచి చన్నీటి స్నానం దాకా ఎన్నో మార్గాలు**

**మెదడుకు పదును పెడుతూ ఉంటే మరింత పవర్**

**ఏమేం చేయాలన్న దానిపై ఆరోగ్య నిపుణులు చేస్తున్న సూచనలివీ..**



పొద్దున్న లేస్తే సవాలక్ష పనులు. ఒత్తిళ్లతో మెదడు మొద్దుబారిపోతుంటుంది. చురుగ్గా ఉండలేకపోతుంటాం. ఏకాగ్రత కుదరదు. కానీ ఈ సమస్యలను తప్పించి మెదడు చురుగ్గా, పవర్ ఫుల్ గా పనిచేసేందుకు పది రకాల అలవాట్లు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. వీటితో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా శక్తితోపాటు మొత్తంగా మెదడు శక్తిమంతం అవుతుందని వివరిస్తున్నారు. ఆ సూచనలు ఏమిటో చూద్దామా..

**శారీరక కదలికలు, వ్యాయామం**

వ్యాయామం, శారీరక కదలికలు శరీరంలో రక్త సరఫరా తగిన విధంగా ఉండేలా చూస్తాయి. ముఖ్యంగా మెదడుకు రక్త సరఫరా పెరిగి.. ఆక్సిజన్, పోషకాలు తగిన స్థాయిలో అందుతాయి. అందుకని మరీ కఠిన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని.. ఏరోబిక్ వ్యాయామాలు, నడక, జాగింగ్ వంటివి కూడా సరిపోతాయని నిపుణులు చెప్తున్నారు.

**మెదడుకు శక్తినిచ్చే ఆహారం**

యాంటీ ఆక్సిడెంట్లు, మంచి ఫ్యాట్స్, విటమిన్లు, మినరల్స్ ఉండే ఆహారం తీసుకుంటే.. మెదడుకు సంబంధించి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా కూరగాయలు, బెర్రీస్, చేపలు, డ్రైఫ్రూట్స్ వంటివి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.

**తగినంత మంచి నిద్ర**

మనం నిద్రపోయినప్పుడు మెదడు.. మన జ్ఞాపకాలు, కొత్తగా నేర్చుకున్న అంశాలను క్రమపద్ధతిలో స్టోర్ చేసుకుంటుంది. రోజువారీ ప్రక్రియల్లో ఉత్పత్తయ్యే విష పదార్థాలు, వ్యర్థాలను బయటికి పంపిస్తుంది. అలాగని ఎక్కువ సేపు నిద్రపోవడం కాదు. తగినంత సమయం, పూర్తి గాఢనిద్ర ఉండేలా జాగ్రత్త పడాలి.

**ధ్యానం చేయడం**

రోజూ కాసేపు ప్రశాంతంగా కూర్చుని ధ్యానం చేయడం వల్ల మెదడులోని గ్రేమేటర్ పెరుగుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనల్లో తేలింది. మనం కొత్త విషయాలు నేర్చుకోవడానికి, జ్ఞాపకశక్తికి, ఉద్వేగాలను నియంత్రించుకోవడానికి ఈ గ్రే మేటరే కీలకం.

**సోషల్ యాక్టివిటీస్..**

స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలసి సరదాగా గడపడం, హృదయపూర్వక సంబంధ బాంధవ్యాలను నెరపడం కూడా మెదడు చురుగ్గా, శక్తిమంతంగా ఉండటానికి తోడ్పడుతుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. ఈ అలవాటు వృద్ధాప్యంలో మతిమరపు రాకుండా కూడా చూస్తుందట.

**మెదడుకు మేత.. పజిల్స్..**

ఏదైనా చదువుతూ ఉండటం, పజిల్స్, కొత్త సబ్జెక్టులను నేర్చుకోవడం వంటివి మెదడు పనితీరును బాగా మెరుగుపరుస్తాయని అమెరికాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధనల్లో తేలింది. మెదడుకు ఎప్పుడూ పనిచెప్తుండటం వల్ల న్యూరోప్లాస్టిసిటీ అంటే మెదడు కణాలు యాక్టివ్ గా ఉండటాన్ని పెంచుతుందట.

**కొత్త భాష, కొత్త వాయిద్యం నేర్చుకోవడం..**

ఏదైనా కొత్త భాషను, కొత్త వాయిద్యాన్ని నేర్చుకోవడం వంటివి మెదడులోని వివిధ భాగాలను యాక్టివేట్ చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. శరీరంలోని చేతులు, కాళ్లు, చర్మం, కళ్లు వంటి అవయవాలను నియంత్రించే సామర్థ్యం మరింత పెరుగుతుందని.. వృద్ధాప్యంలో వచ్చే సమస్యలను ఇది దూరంగా ఉంచుతుందని వివరిస్తున్నారు.

**చేతి రాతను ప్రాక్టీస్ చేయడం**

మంచి చేతి రాతను ప్రాక్టీస్ చేయడం కూడా మెదడు పనితీరును, మోటార్ స్కిల్స్ ను పెంచుతుందట. ఇది భాష, ఆలోచనా శక్తి వంటి వాటిని మెరుగుపరుస్తుందట.


**కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం**

రోజూ కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలో వేగస్ నాడీ స్టిమ్యులేట్ అవుతుందట. నోరాడ్రినలిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది యాంగ్జైటీని తగ్గించి.. మెదడు చురుగ్గా చేస్తుందట.

**పాజిటివ్ దృక్పథాన్ని పెంచుకోవడం**

నెగెటివ్ ఆలోచనలను దూరం పెట్టి.. పాజిటివ్ థింకింగ్ ను పెంచుకోవడం వల్ల శరీరంలో ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్లు తగ్గిపోతాయట. మానసిక ఆరోగ్యం బాగుంటే మెదడు పనితీరు బాగుంటుందని.. జీవితకాలం పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

## ఇటు పాక్ లో.. అటు యెమెన్ లో భీకర దాడులు.. మరణాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్తాన్ లో వేర్పాటు వాదం.. యెమెన్ లో ఉగ్రవాదం.. ఈ రెండింటి ఫలితంగా ఒకేరోజు భీకర దాడులు జరిగాయి.. పాకిస్తాన్ సైనికులపై బలూచీస్తాన్ లో బలూచీలు మెరుపు దాడి చేసి 90 మందిని హతమార్చగా.. మధ్య ఆసియాలో హూతీలపై అమెరికా భీకర దాడుల్లో 31 మంది ఉగ్రవాదులు మృతి చెందారు.. రెండూ సమీప దేశాల్లోనే ఒకేరోజు ఈ దాడుల్లో దాదాపు 121 మంది మరణించడంతో నెత్తురోడింది. యెమెన్‌లో హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా సైనిక చర్యను ప్రారంభించింది, ఇది ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది. యెమెన్ రాజధాని సనా, సదా, అల్ బైదా మరియు రాడా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయి. హూతీ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ దాడులలో 31 మంది మరణించగా, 101 మంది గాయపడ్డారు, మృతులలో మహిళలు మరియు పిల్లలు ఎక్కువగా ఉన్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్, తమ నౌకలు, విమానాలపై హూతీ దాడులను సహించబోమని స్పష్టం చేసింది. హూతీ పొలిటికల్ బ్యూరో ఈ దాడులను యుద్ధ నేరాలుగా ఖండించింది. ప్రతిస్పందించడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూతీ తిరుగుబాటుదారులపై తీవ్రంగా స్పందించారు. "హూతీలు, మీ సమయం ఆసన్నమైంది. మీ దాడులను వెంటనే ఆపండి. ఊహించని పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఆయన ట్రూత్ సోషల్‌లో రాశారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య , యుద్ధ నౌకల స్వేచ్ఛా ప్రయాణానికి ఏ ఉగ్రశక్తీ అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు. హూతీలకు మద్దతు నిలిపివేయాలని ఇరాన్‌ను హెచ్చరించారు మరియు వారి చర్యలకు ఇరాన్ పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు, పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్ మరోసారి రక్తంతో తడిసిపోయింది. ఆదివారం నాడు నోష్కి ప్రాంతంలో సైనికులు ప్రయాణిస్తున్న మిలిటరీ కాన్వాయ్ లక్ష్యంగా చేసుకొని దుండగులు బాంబు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. అయితే, బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) మాత్రం ఈ దాడిలో 90 మంది సైనికులను హతమార్చినట్లు ప్రకటించడంతో కలకలం రేగింది. నోష్కి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రాథమిక దర్యాప్తులో ఇది ఆత్మాహుతి దాడిగా తేలింది. సైనికుల కాన్వాయ్ వెళుతుండగా ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో ఆ ప్రాంతం ఒక్కసారిగా దద్దరిల్లింది. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు, ఈ దాడికి బాధ్యత వహిస్తూ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఓ ప్రముఖ మీడియా సంస్థకు మెయిల్ పంపింది. తమ ఫిదాయీ యూనిట్ 'మజీద్ బ్రిగేడ్' ఈ దాడిని నిర్వహించిందని బీఎల్‌ఏ ప్రకటించింది. ఎనిమిది బస్సులు కలిగిన పాక్ మిలిటరీ కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకున్నామని, పేలుడు ధాటికి ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, పేలుడు జరిగిన వెంటనే బీఎల్‌ఏకు చెందిన ఫతే స్క్వాడ్ మరో బస్సును చుట్టుముట్టి అందులో ఉన్న సైనికులను కూడా హతమార్చిందని ఆ మెయిల్‌లో తెలిపారు. ఈ ఘటనలో తమ విరోధుల మరణాల సంఖ్య 90కి చేరుకుందని బీఎల్‌ఏ ధీమా వ్యక్తం చేసింది. అయితే, పాకిస్థాన్ సైన్యం మాత్రం ఈ దాడిలో ఐదుగురు సైనికులు మాత్రమే మృతి చెందినట్లు ధృవీకరించింది. లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. బీఎల్‌ఏ ప్రకటనకు, సైన్యం వెల్లడించిన లెక్కలకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో అసలు ఎంతమంది సైనికులు మరణించారనే విషయంపై స్పష్టత కొరవడింది. ఈ ఘటన బలూచిస్థాన్‌లో నెలకొన్న అస్థిర పరిస్థితులకు అద్దం పడుతోంది. ఇటీవల ఇదే ప్రాంతంలో వేర్పాటువాద మిలిటెంట్లు ప్రయాణికుల రైలును హైజాక్ చేసిన ఘటన ఇంకా మర్చిపోకముందే మరోసారి ఇంతటి దారుణానికి ఒడిగట్టడం ఆందోళన కలిగిస్తోంది. దాదాపు 400 మంది ప్రయాణికులతో వెళ్తున్న రైలుపై దాడి చేసి వారిని బందీలుగా మార్చుకుని పలువురిని హతమార్చడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే వరుసగా జరుగుతున్న ఇలాంటి దాడులు పాకిస్థాన్ భద్రతా బలగాలకు పెద్ద సవాలుగా మారుతున్నాయి. బలూచిస్థాన్‌లో వేర్పాటువాదుల కార్యకలాపాలు పెరుగుతుండటంతో శాంతిభద్రతల పరిరక్షణ కష్టతరంగా మారుతోంది. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. మొత్తానికి ఆదివారం నాటి బాంబు దాడి బలూచిస్థాన్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. ప్రాణాలు కోల్పోయిన సైనికుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అందరూ ఆశిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ రెండు సంఘటనలు మధ్యప్రాచ్యం మరియు దక్షిణ ఆసియాలో పెరుగుతున్న అస్థిరత మరియు హింసను తెలియజేస్తున్నాయి.

## ఇవి తిన్నా.. ఇవి తాగినా కూడా బరువు ఇట్టే తగ్గిపోతారు



'తక్కువ పని చేస్తూనే.. ఎక్కువ ఫలితం పొందాలి'.. చాలా మంది మైండ్స్ దీనికే అలవాటు పడ్డయ్. దీనికే స్మార్ట్ వర్క్ అని పేరు పెట్టి కొత్త కొత్త పద్ధతులు కనుగొంటున్నారు. ఇదే ఎక్సర్ సైజ్ కి, హెల్త్ కి కూడా వర్తిస్తుంది. 'అబ్బ వెయిట్ తగ్గాలంటే రోజూ గన్ని కిలోమీటర్లు ఉరకాల్నా? 'అని చాలా మంది గొణుక్కుంటారు. ఇలాంటి వాళ్ల కోసమే తక్కువ ఎఫర్ట్స్ తో బరువు తగ్గేలా, ఆరోగ్యంగా ఉండేలా కొత్త టిప్స్ కనుగొన్నరు కొంతమంది ఫిట్నెస్ నిపుణులు. 'తిన్న క్యాలరీల కంటే ఎక్కువ క్యాలరీలను ఖర్చు చెయ్యాలి'అని అందరికి తెలిసిన సూత్రాన్ని దీనికి అప్లై చేసినరు.

**రెండు పనులు ఒకేసారి**

యాక్టివ్ గా ఉండాలంటే ఎక్సర్ సైజ్ చెయ్యాలి. కానీ మీరు టీవీ చూస్తూ బిజీగా ఉంటారు. చెయ్యాలని తెలిసినా.. బద్ధకంతో చెయ్యలేరు. అందుకే
టీవీ చూస్తూనే కొన్ని పుషప్స్ చేయండి
బ్రష్ చేస్తున్నప్పుడు కొన్ని గుంజీలు తీయండి.
లంచ్, డిన్నర్ తర్వాత కనీసం ఓ ఇరవై నుంచి ముప్పై నిమిషాలు పాటలు వింటూ నడవండి.

**మంచి మసాల దినుసులు**

మన జీవక్రియకు తోడ్పడే లవంగం, దాల్చిన చెక్క, పసుపు, ఎర్ర మిరియాలు, అల్లం వంటి పదార్థాలు రోజూ మీ డైట్ లో ఉండే విధంగా చూసుకోండి.
లవంగం, దాల్చిన చెక్క రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి.
అల్లం చర్మకాంతికి దోహదం చెయ్యటంతో పాటు ఆహారం సంపూర్ణంగా జీర్ణం కావడా నికి ఉపయోగపడుతుంది.
ఎర్ర మిరియాలు రక్త నాళాల పనితీరుని మెరుగుపరుస్తాయి.
పసుపు పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.

**చల్లని నీళ్లు తాగండి**

నీళ్ల రుచి ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది. చల్లని నీళ్లు తాగటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేని వారు చల్లని నీళ్లు తాగితే మంచిది. చల్లని నీళ్లు తాగటం వల్ల శరీరంలోని కొన్ని క్యాలరీలు ఖర్చవుతాయి. ఈ పని చెయ్యటం అంత కష్టమైనదేం కాదు. ఒక గ్లాసు చల్లని నీళ్లు తాగితే 10 నుంచి 15 క్యాలరీలు ఖర్చు వుతాయి. బరువు తగ్గటానికి చల్లని ఆహారం తీసుకోవడాన్ని ఐస్ డైట్ అని కూడా అంటారు. చల్లని ఆహారం తీసుకోవడం వల్ల శరీరం వేడె క్కడానికి కొన్ని క్యాలరీలను ఖర్చు చేస్తుంది.

**కొంచెం నడుస్తూ**

ఇది చాలా ఈజీ పని. లంచ్ తర్వాత కొద్దిసేపు అలా ఎండలో నడవండి. ఇలా రోజూ చెయ్యటం వల్ల రక్త నాళాల పనితీరు మెరుగవ్వడమే కాకుండా.. మీ శరీరంలో వస్తున్న మార్పుని తక్కువ సమయంలోనే గుర్తుపడతారు.

**కళ్లని మోసం చెయ్యండి**

తక్కువ పదార్థాలు ఎక్కువ సేపు తినడం వల్ల మీరు ఈజీగా బరువు తగ్గుతారు. ఇది మీ కళ్లని.. పొట్టని మోసం చెయ్యటం ద్వారానే .. సాధ్యమవుతుంది. మీ పదార్థాలను చిన్న చిన్న పీసులుగా కట్ చేసుకోండి. వాటిని చిన్న ప్లేట్ల లో పెట్టుకుని తినండి.

వీటిని మర్చిపోండి

కొన్ని ఆహార పదార్థాలను విడిచిపెడితేనే మీ శరీ రానికి పట్టిన ఫ్యాటీ వదులుతుంది. ఇందుకు మీరు కొన్ని పదార్థాలను శాశ్వతంగా మర్చిపోతే మంచిది. 'ఒక్క సారి ఊహించుకోండి... మీరు చాక్లెట్ ని తినడం మానెయ్యగలరా?", చాక్లెట్ ను తొందరగా మర్చిపోవడం కష్టమే. అందుకే కొంచెం కొంచెం తినడం తగ్గిస్తూ వెళ్లండి. అలాగే స్వీట్స్ ని కూడా. శరీరానికి రోజుకు 500 క్యాలరీలు అవసరం. దీంతో పాటు వారానికి ఒక రోజు జీర్ణాశయానికి ప్లేట్ రెస్ట్ కావాలని న్యూట్రి షన్స్ అంటున్నారు. దీనికి తగ్గట్టుగా డైట్ ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

**తక్కువ క్యాలరీలు**

యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. భోజనానికి 15 నిమిషాల ముందు యాపిల్స్ తినడం వల్ల తక్కువ తింటారు. దీని వల్ల రోజు మొత్తంలో మీరు తీసుకునే ఆహారంలో దాదాపు 200 క్యాలరీల వరకు తగ్గుతాయి.

## వివేకా హత్య కేసు.. గవర్నర్ రంగంలోకి దిగాల్సిందేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి వైఎస్ జగన్ సొంత చిన్నాన్న అయిన వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురి అయి మార్చి 15 నాటికి ఏకంగా ఆరేళ్ళు అయింది. వివేకానందరెడ్డి సరిగ్గా 2019 ఎన్నికల షెడ్యూల్ కి కొద్ది రోజుల ముందు మరణించారు. అప్పట్లో ఆయన హత్య రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. అయితే ఈ కేసు విషయంలో మొదట వైసీపీ నేతలు గుండె పోటు అన్నారు. తరువాత గొడ్డలి పోటు అని పోస్టు మార్టం లో తేలింది. నాడు అధికారంలో ఉన్న టీడీపీ మీదనే విమర్శలు చేశారు వైసీపీ అగ్ర నేతలు. మొత్తానికి 2019 ఎన్నికల ముందు సీబీఐ విచారణను డిమాండ్ చేసిన వైసీపీ నేతలు ఆ తరువాత మాత్రం ఏపీ పోలీసులతోనే విచారణ జరిపించారు. ఇక వివేకా కుమార్తె సునీత దీని మీద చేసిన న్యాయ పోరాటం తరువాత సీబీఐ విచారణకు ఆదేశించారు. జగన్ సీఎం గా ఉన్న మూడేళ్ళ కాలంలో ఈ కేసు ఒక కొలిక్కి రాలేదని నాటి వైసీపీ ప్రభుత్వం తెర వెనక నుంచి తనకు ఉన్న బలంతో అడ్డుకుంటోందని ఆరోపణలు చేసిన వైఎస్ వివేకా కుటుంబానికి కానీ నాటి వైసీపీ ప్రత్యర్ధి పార్టీలకు కానీ ఇపుడు ఈ కేసు ఇంకా అలాగే ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏకంగా పది నెలలకు దగ్గర అవుతోంది. మరి ఈ కీలక సమయంలో అయినా వివేకా హత్య కేసుని ఎందుకు ఒక కొలిక్కి తేలేకపోతున్నారు అన్నదే చర్చగా ఉంది. వివేకా కుమార్తె సునీత అయితే ఆరేళ్ళు అయింది తన తండ్రి చనిపోయి. అయినా దోషులకు శిక్ష పడడం లేదు అని వాపోయారు. అంతటితో ఆగని ఆమె ఏకంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ వద్దకు వెళ్ళి ఈ కేసు మీద జోక్యం చేసుకోవాలని కోరడం సంచలనం రేపుతోంది. ఈ కేసు పూర్వాపరాలు అన్నీ ఆమె గవర్నర్ కి స్వయంగా వివరించారు. ఈ కేసులో నిందితులలో ఒకరు మినహా అందరూ బెయిల్ మీద బయటే ఉన్నారన్నది ఆమె తెలిపారు. ఇంత సుదీర్ఘమైన కాలం గడచినా ఈ కేసులో ఇంతవరకూ ఎవరికీ శిక్ష అయితే పడలేదు. ఇక వివేకా హత్య కేసులో దర్యాప్తు వేగవంతంగా జరిగేలా గవర్నర్ జోక్యం చేసుకుని సంబంధిత శాఖలను ఆదేశించాలని ఆమె కోరారు. తన తండ్రిని అతి కిరాతకంగా ఎలా హత్య చేశారు అన్నది ఆమె పూర్తి వివరాలతో గవర్నర్ కి తెలిపారు. గత ఆరేళ్ళుగా ఈ కేసు విషయంలో చోటు చేసుకున్న పరిణామాలు అన్నీ కూడా ఆమె గవర్నర్ కి వివరించారు. ఇదిలా ఉంటే ఈ కేసు ఇంకా ఎందుకు నత్తనడకగా సాగుతోంది అన్నది చర్చకు వస్తోంది. రాజకీయంగా ఒత్తిడి పెట్టే స్థితిలో అయితే వైసీపీ లేదు. ఆ పార్టీ అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతోంది. ఏపీలో కేంద్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. వివేకా కుమార్తె సునీత టీడీపీ కూటమికి మద్దతుగానే ఉన్నారు. ఆమెకు అధికార పార్టీలో మంచి సంబంధాలే ఉన్నాయని చెబుతారు. మరి ఇన్ని రకాలుగా సానుకూలత ఉన్నా వివేకా హత్య కేసు మిస్టరీ వీడకపోవడం అంటే ఆశ్చర్యంగానే ఉంది అని అంటున్నారు. ఈ కేసు విషయంలో ఏమి జరుగుతోంది అన్నది అయితే అందరికీ ఉత్కంఠంగానే ఉంది. మరి గవర్నర్ రంగ ప్రవేశం చేయాలా ఆయన జోక్యంతో ఈ కేసు ముందుకు కదులుతుందా అన్నది అంతా చర్చించుకుంటున్నారు ఇక వివేకా హత్య కేసు మీద గత ఎన్నికల్లో సునీత షర్మిల చేసిన ప్రచారం వల్ల వైసీపీకి కడప జిల్లాలో దారుణమైన ఓటమి లభించింది. వైసీపీ అయితే రాజకీయంగా ఈ కేసు వల్ల భారీగానే నష్టపోతోంది. నిందితులు ఎవరో తెలిస్తే వైసీపీకి లాభమా నష్టమా అన్నది పక్కన పెడితే ఒక మాజీ మంత్రికి కుటుంబానికి న్యాయం దక్కినట్లు అవుతుందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం పట్టుదల పడితే ఈ కేసుని చేదించవచ్చు అని ఒక వైపు వినిపిస్తూంటే మరో వైపు ఇది రాజకీయ అస్త్రంగానే ఈ రోజుకీ ఉండడం విశేషంగా చెప్పుకుంటున్నారు. మరి వివేకా హత్య చేసిన వారు ఇంతకీ ఎవరు అన్నది మాత్రం అతి పెద్ద ప్రశ్నగానే ఉంది.

# ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారైనా కప్పుకొడుతుందా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. వీరేందర్ సెహ్వాగ్ మొదలు రిషబ్ పంత్ వరకు ఇండియా మేటి ఆటగాళ్లు, జయవర్ధనే, కెవిన్ పీటర్సన్ వంటి ఫారిన్ స్టార్లు ఎంత ప్రయత్నించినా జట్టుకు టైటిల్ అందించలేకపోయారు. 2020లో ఫైనల్ వరకూ వచ్చినా గమ్యాన్ని ముద్దాడలేకపోయింది. గత రెండు సీజన్లలో 9, 6వ స్థానాలతో తీవ్రంగా నిరాశపరిచింది. ఇక లాభం లేదని 18వ సీజన్‌లో డీసీ ఫ్రాంచైజీ తమ జట్టును పూర్తిగా మార్చేసింది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్, అభిషేక్ పోరెల్‌ను మాత్రమే రిటైన్ చేసి వేలంలో కొత్తగా 19 మంది ఆటగాళ్లను తీసుకుంది.

రిషబ్ పంత్‌ను వదులుకున్న డీసీ ఫ్రాంచైజీ కేకేఆర్‌కు ట్రోఫీ అందించిన తమ మాజీ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కోసం ప్రయత్నించి విఫలమైంది. లక్నో, ఆర్సీబీ మాజీ కెప్టెన్లు కేఎల్ రాహుల్, డుప్లెసిస్, మిచెల్ స్టార్క్, నటరాజన్ తదితర టాప్ ప్లేయర్లను తీసుకొని జట్టును బలోపేతం చేసుకుంది. రాహుల్, డుప్లెసిస్ ఇద్దరికీ కెప్టెన్సీలో చాలా అనుభవం ఉన్నా.. తమ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు పగ్గాలు అప్పగించింది. అంతకుముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను కూడా మార్చేసింది. మరి, పూర్తిగా కొత్త రూపంతో బరిలోకి దిగుతున్న డీసీ ఈసారైనా కప్పు కొడుతుందేమో చూడాలి.

### పవర్ ఫుల్ బౌలింగ్

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈసారి అత్యంత శక్తివంతమైన బౌలింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుంది. మిచెల్ స్టార్క్, నటరాజన్, దుష్మంత చమీరా, మోహిత్ శర్మ, ముకేష్ కుమార్ వంటి బౌలర్లు ఉండటం జట్టుకు గొప్ప బలం. స్టార్క్ గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ కు టైటిల్ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. టీమిండియా సీనియర్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడి చేయగలరు. డుప్లెసిస్, ఫ్రేజర్-మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్ రూపంలో టాపార్డర్‌లో నాణ్యమైన బ్యాటర్లు అందుబాటులో ఉన్నారు. ఫ్రేజర్- గత సీజన్‌లో 234 స్ట్రైక్ రేట్‌తో చెలరేగగా, డుప్లెసిస్ కూడా 161 స్ట్రైక్ రేట్‌తో రాణించాడు. ఈ మధ్య టీమిండియా తరఫున హిట్ కొట్టిన కేఎల్ రాహుల్ టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్‌లోనూ ఆడగలడు. మిడిలార్డర్ బాధ్యతలు చేపట్టేందుకు స్టబ్స్, కరుణ్ నాయర్ కూడా అందుబాటులో ఉండటం ప్లస్ పాయింట్. అక్షర్ పటేల్ స్పిన్నర్‌గానే కాకుండా ఫినిషర్‌గానూ తన మార్కు చూపెట్టగలడు. టీమిండియాలోనూ కీలక ఆటగాడిగా ఎదిగిన అక్షర్‌కు ఐపీఎల్ కెప్టెన్సీ కొత్తే అయినా.. డొమెస్టిక్ క్రికెట్‌లో గుజరాత్ జట్టును నడిపించిన అనుభవం అతనికి ఉంది. గతంలో లక్నో కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ అతనికి
అవసరమైన సపోర్ట్ అందించనున్నాడు.

### ఎంతదూరం

ఢిల్లీ క్యాపిటల్స్ సమతూకమైన జట్టును రూపొందించుకుందని స్పష్టంగా కనిపిస్తోంది. పేస్ బౌలింగ్ అత్యంత శక్తివంతంగా మారింది. ఇది ప్రత్యర్థి జట్లకు ప్రధాన సవాల్ కానుంది. అలాగే, టాపార్డర్ కూడా బలంగా ఉండటం మరో అద్భుతమైన అవకాశం. కొత్త కెప్టెన్ అక్షర్ పటేల్ గ్రౌండ్‌లో ఎంత చురుకైన నిర్ణయాలు తీసుకుంటాడు? ఆటగాళ్లను ఏ విధంగా నడిపిస్తాడనేది డీసీ విజయావకాశాలను నిర్ణయిస్తుంది. స్టార్క్, కేఎల్ రాహుల్, డుప్లెసిస్ అనుభవం జట్టుకు అదనపు ప్రయోజనం కానుంది. దాంతో తొలి ఐపీఎల్ ట్రోఫీ అక్షర్ సేనను ఊరిస్తోంది.

### ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు

**బ్యాటర్లు:** డుప్లెసిస్, ఫ్రేజర్ -మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, సమీర్ రిజ్వి, అశుతోష్ శర్మబీ కీపర్లు: అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, డొనోవన్ ఫెరైరాబీ ఆల్‌రౌండర్లు: అక్షర్ పటేల్ (కెప్టెన్), అజయ్ మందల్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారి, మన్వంత్ కుమార్‌బీ స్పిన్నర్లు: కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్‌బీ ఫాస్ట్ బౌలర్లు: మిచెల్ స్టార్క్, టి. నటరాజన్, దుష్మంత చమీరా, మోహిత్ శర్మ, ముకేష్ కుమార్, దర్శన్ నల్కండే.

# కుల్‌దీప్ వరల్డ్ నంబర్ వన్ స్పిన్నర్.. నా రీ-ఎంట్రీ గురించి ఆలోచించట్లేదు





**హైదరాబాద్ పెన్ పవర్:** కుల్‌దీప్ యాదవ్ భారత జట్టు తరఫున రాణిస్తుందుకు సంతోషంగా ఉన్నానని టీమ్‌ఇండియా మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. ప్రస్తుతానికి భారత జట్టులోకి పునరాగమనం చేయడం తన చేతుల్లో లేదని.. కాబట్టి దాని గురించి ఆలోచించడం లేదని చెప్పాడు. టీమ్‌ఇండియాలో ఒకప్పుడు 'కుల్చా' జోడీ హవా కొనసాగింది. ఈ మణికట్టు మాంత్రికులు తమ స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టి మ్యాచ్ విన్నర్లుగా నిలిచారు. కానీ, కొన్ని నెలల క్రితం నుంచి చాహల్ భారత వన్డే జట్టుకు దూరమయ్యాడు. అతను చివరి వన్డే ఆగస్టు, 2023లో ఆడాడు. మరోవైపు, కుల్‌దీప్ యాదవ్ టెస్టులు, వన్డేల్లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు. 'భారత జట్టులోకి పునరాగమనం చేయడం అనేది నా చేతుల్లో లేదు. కాబట్టి దాని గురించి ఆలోచించను. ప్రస్తుతం కుల్‌దీప్ యాదవ్ ప్రపంచంలోనే నంబర్ వన్ మణికట్టు స్పిన్నర్. ఐపీఎల్‌లో, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడు బౌలింగ్ చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. కుల్‌దీప్‌తో కలిసి బౌలింగ్ చేయడం నాకు ఇష్టం. మా ఇద్దరి మధ్య మైదానంలో, వెలుపల మంచి అనుబంధం ఉంది. అతనితో బౌలింగ్ చేయడం సరదాగా ఉంటుంది. ఎందుకంటే మా బౌలింగ్ ఒకే రకంగా ఉంటుంది. ఇద్దరికీ అటాకింగ్ బౌలింగ్ చేయడం చాలా ఇష్టం. పరస్పరం సమన్వయం చేసుకునేవాళ్లం. మేము ఎల్లప్పుడూ ఒకరిపై ఒకరం విశ్వాసం ఉంచాం' అని చాహల్ పేర్కొన్నాడు.ప్రస్తుతం కుల్చా ద్వయం ఐపీఎల్ 2025 సీజన్ కోసం సిద్ధమవుతోంది. కుల్‌దీప్ దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. చాహల్ గత సీజన్ వరకు రాజస్థాన్ తరఫున ఆడి.. ఈ సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా వేలంలో రూ.18 కోట్లు వెచ్చించి మరీ పంజాబ్ చాహల్‌ని దక్కించుకున్న విషయం తెలిసిందే.

# మరికొన్ని రోజుల్లో ఐపీఎల్.. భారీ రికార్డుకు ఒక్క సెంచరీ దూరంలో కోహ్లి



**హైదరాబాద్ పెన్ పవర్:** అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్-2025 సీజన్ మరో 6 రోజుల్లో ప్రారంభంకానుంది. ఇప్పటికే ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి ) కూడా ఆర్సీబీ క్యాంప్‌లో చేరాడు. ఈ సీజన్‌లో కోహ్లి ఓ భారీ రికార్డును అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అతను ఈ ఐపీఎల్ సీజన్‌లో ఒక్క సెంచరీ చేస్తే టీ20 క్రికెట్‌లో 10 శతకాలు పూర్తి చేసుకుంటాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్‌లో ఇన్ని సెంచరీలు చేసిన తొలి భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఈ జాబితాలో కోహ్లి అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ (8) రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లి ఇప్పటి వరకు 399 మ్యాచ్‌లు ఆడి 9 సెంచరీలు బాదాడు. ఇందులో ఎనిమిది ఐపీఎల్‌లో కాగా.. ఒకటి అంతర్జాతీయ క్రికెట్‌లో. ఐపీఎల్‌లో అధిక శతకాలు చేసింది కోహ్లినే. 2016 ఐపీఎల్‌లో విరాట్ ఏకంగా నాలుగు సెంచరీలు బాదేశాడు.

### టీ20ల్లో ఎక్కువ సెంచరీలు చేసిన ఆటగాళ్లు

క్రిస్ గేల్ (వెస్టిండీస్, 463 మ్యాచ్‌లు)-22
బాబర్ అజామ్ (పాకిస్థాన్, 309 మ్యాచ్‌లు)-11
విరాట్ కోహ్లి (భారత్, 399 మ్యాచ్‌లు)-9
మైకేల్ క్లింగర్ (ఆస్ట్రేలియా, 206 మ్యాచ్‌లు )-9
రిలీ రోసోవ్ (సౌతాఫ్రికా, 367 మ్యాచ్‌లు)-8
ఆరోన్ ఫించ్ (ఆస్ట్రేలియా, 387 మ్యాచ్‌లు )-8
డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా, 399 మ్యాచ్‌లు)-8
జోస్ బట్లర్ (ఇంగ్లాండ్, 434 మ్యాచ్‌లు)-8
రోహిత్ శర్మ (భారత్, 448 మ్యాచ్‌లు)-8



ప్రగ్యా జైస్వాల్ డ్రెస్ మీరు ఆమె శైలిని దొంగిలించాలని కోరుకునేలా చేస్తుంది

# బేబమ్మపై బుచ్చిబాబు ప్రేమ చూపిస్తాడా..?



ఉప్పెన సినిమాతో ఒకేసారి దర్శకుడు, హీరో, హీరోయిన్ ముగ్గురు కొత్త వాళ్లు పరిశ్రమకు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే 100 కోట్లు కొట్టిన డైరెక్టర్ గా బుచ్చి బాబు సెన్సేషనల్ రికార్డ్ అందుకోగా మెగా మేనల్లుడిగా వైష్ణవ్ తేజ్ తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుని క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక అదే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి కూడా అదరగొట్టేసింది. ఐతే ఉప్పెన తర్వాత హీరో, హీరోయిన్ వరుస సినిమాలు చేసి ఫెయిల్యూస్ చవిచూశారు.ఉప్పెన తర్వాత బుచ్చి బాబు మాత్రం తన రెండో సినిమా ఈమధ్యనే సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. బుచ్చి బాబు డైరెక్షన్ లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఒక సినిమా వస్తుంది. ఆ సినిమా షూటింగ్ నుంచి వస్తున్న అప్డేట్స్ తోనే మూవీపై అంచనాలు పెరుగుతున్నాయి. ఐతే ఈ సినిమాలో ఆల్రెడీ హీరోయిన్ గా జాన్వి కపూర్ లాక్ అయ్యింది. బుచ్చి బాబు సినిమాలో సెకండ్ హీరోయిన్ కూడా రాసుకున్నాడని టాక్.ఆ ఛాన్స్ కోసం చాలామంది హీరోయిన్స్ క్యూలో ఉన్నారు. ఐతే ఉప్పెనతో తనకు తొలి హిట్ ఇచ్చిన కృతి శెట్టినే ఆ అవకాశాన్ని వాడుకోవాలని చూస్తుంది. ఉప్పెన తర్వాత కృతి శెట్టి అరడజను పైగా సినిమాలు చేసింది. వాటిలో ఏ ఒక్కటి అమ్మడికి క్రేజ్ తీసుకు రాలేదు. ఐతే మళ్లీ బుచ్చి బాబు ద్వారానే అమ్మడు బ్యాక్ టు ఫాం అవ్వాలని చూస్తుంది. ఐతే ఉప్పెన బేబమ్మ మీద బుచ్చి బాబు ప్రేమ చూపిస్తాడా లేదా అన్నది డౌట్ గా ఉంది.బుచ్చి బాబు మాత్రం తను రాసుకున్న పాత్రకు ఎవరు బెస్ట్ అనిపిస్తారో వాళ్లనే తీసుకోవాలని చూస్తున్నాడు. %=జ% 16 సినిమా విషయంలో డైరెక్టర్ అసలు ఏమాత్రం కాంప్రమైజ్ అవ్వట్లేదని తెలుస్తుంది. మరి ఉప్పెన హీరోయిన్ కూడా బుచ్చి బాబు సెకండ్ సినిమాలో రిపీట్ అవుతుందా లేదా అన్నది మరికొద్దిరోజుల్లో తెలుస్తుంది. ఈ సినిమాపై మెగా ఫ్యాన్స్ అంచనాలు మాత్రం తారాస్థాయిలో ఉన్నాయి. ఐతే కెరీర్ అటు ఇటుగా ఉన్న ఈ టైం లో చరణ్ సినిమా ఛాన్స్ వస్తే మాత్రం కృతి శెట్టి ఫేట్ మారినట్టే లెక్క. ముఖ్యంగా అమ్మడికి ఈ ఛాన్స్ కచ్చితంగా తనని తాను ప్రూవ్ చేసుకునేలా చేస్తుందని చెప్పొచ్చు. ఎలాగు ఉప్పెన సెంటిమెంట్ కూడా ఉంది కాబట్టి %=జ% 16లో కృతి ఉన్నా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్పొచ్చు.



తాజా స్నాప్‌లలో వాణి కపూర్ సొగసైన గ్రేస్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com